RNI : APTEL/25/A0108

www.mahinewsindia.com

# మహి న్యూస్

MAHI NEWS

epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయుగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 02 సంచిక : 135, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజిలు : 8, వెల రూ. 2, /- శనివారం -15 - ఆగష్టు - 2026

published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana

## రాహుల్ గాంధీకి భారీ ఊరట..

## సావర్కర్ వ్యాఖ్యల కేసు కొట్టేసిన సుప్రీం



2లో

క్రిమినల్ కేసు, దిగువ కోర్టు సమన్లు రద్దు

యూపీ ప్రభుత్వం అనుమతి తీసుకోలేదని గుర్తించిన సుప్రీం

2022 భారత్ జోడో యాత్రలో రాహుల్ వ్యాఖ్యలు

## భారత్ గురించి ప్రపంచం ఏమనుకుంటోంది?

## 36 దేశాల సర్వేలో ఆసక్తికర విషయాలు!



2లో

36 దేశాల సర్వేలో భారత్‌కు 45 శాతం సానుకూలత

శ్రీలంకలో భారత్‌కు అత్యధికంగా 79 శాతం మద్దతు

పాకిస్థాన్‌లో 91 శాతం మందికి భారత్‌పై వ్యతిరేకత

కెన్యా, బ్రిటన్‌లో భారత్‌కు 71 శాతం సానుకూలత

అమెరికాలో 50 శాతం మంది భారత్‌పై ప్రతికూలత

## నీరే మాకు ఆధారం.. భారత్ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకుంటాం: హెహబాజ్ షరీఫ్



2లో

సింధు నదీ జలాల వివాదంపై షెహబాజ్ షరీఫ్ ఘాటు వ్యాఖ్యలు

పాకిస్థాన్‌కు వచ్చే నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటే తమ దేశం సహించదని వ్యాఖ్య

# అమరావతిలో అగ్నిమాపక విభాగానికి సరికొత్త శక్తి

## ఏపీ ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు రూ.40 కోట్లతో కొత్త వాహనాలు

- ★ మొత్తం 58 ఆధునిక ఫైర్ ఇంజన్లను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- ★ ఇరుకైన వీధుల కోసం ప్రత్యేకంగా క్విక్ రెస్పాన్స్ వాహనాలు
- ★ గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో సేవలకు అధునాతన ఫైటర్లు
- ★ ఇప్పటికే తొలి దశలో 65 వాహనాలను సమకూర్చిన ప్రభుత్వం



అమరావతి: అగ్నిప్రమాదాలు, విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు అగ్నిమాపకశాఖను మరింత ఆధునికంగా తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 15వ ఆర్థిక సంఘం మిగతా 2 లో



2లో

## రాష్ట్రంలోని 130 జలాశయాల్లో

## పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుపై అధ్యయనం

- ఏపీ ఇంధన రంగంలో కీలక మార్పులకు శ్రీకారం..
- 130 జలాశయాల్లో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపై చంద్రబాబు ఫోకస్
- సెప్టెంబర్ నాటికి 6 లక్షల 'పీఎం సూర్య ఘర్' సోలార్ కనెక్షన్ల ఏర్పాటుకు ఆదేశం
- విద్యుత్ కొనుగోలు సగటు ఖర్చును యూనిట్‌కు రూ.4కు తగ్గించాలని లక్ష్యం



2లో

## త్వరలో పార్టీ, కేంద్ర కేబినెట్‌లో మార్పులకు సన్నాహాలు

పార్లమెంట్ సెషన్‌లో ఎదురుదెబ్బ.. దిద్దుబాటు చర్యల్లో మోదీ సర్కార్!

కీలక బిల్లులను ఆమోదింపజేసుకోలేకపోయిన మోదీ సర్కార్

ఎఫ్‌సీఆర్ఏ, డీలిమిటేషన్ బిల్లులపై వెనక్కి తగ్గిన కేంద్రం

ప్రతిపక్షాల ఐక్యతతో బీజేపీ ఆత్మరక్షణలో పడిందన్న విశ్లేషణలు



2లో

## 22 కి.మీ. రోడ్డుకు రూ. 1,519 కోట్ల ఖర్చు చూపిస్తున్నారు అంబటి రాంబాబు

- అమరావతి పేరుతో భారీగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న అంబటి
- తాత్కాలిక భవనాలు, స్టీల్ బ్రిడ్జిల పేరుతో వేల కోట్లు తగలేస్తున్నారని ఆరోపణ
- కమీషన్ల కోసం అంచనాల బడ్జెట్ పెంచుకుంటూ పోతున్నారని విమర్శ

## ప్రాధాన్యతా క్రమంలో 36 ప్రాజెక్టులు

## పూర్తి చేయాలని నిర్ణయం

### యుద్ధప్రాతిపదికన పోలవరం పనులు.. సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- పోలవరం, వెలిగొండ ప్రాజెక్టుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- 89.9 శాతం మేర పోలవరం సివిల్ పనులు పూర్తయినట్టు వెల్లడి
- గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ పనులు చేపట్టాలని ప్రత్యేక సూచన
- రాష్ట్రంలో వర్షపాతం, భూగర్భ జలాలపైనా సమావేశంలో చర్చ



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ సహా రాష్ట్రంలోని ప్రాధాన్యతా ప్రాజెక్టుల పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుల వారీగా మిగతా 2 లో

## నామి'లేట్'డ్ పదవులు ఎప్పుడు?

### సీఎం విదేశీ పర్యటనకు ముందా... ఆ తర్వాతేనా అన్న చర్చ

- కార్పొరేషన్ పదవులు ఎప్పుడు భర్తీ చేస్తారన్న దానిపై అధికార పార్టీలో కొరవడిన స్పష్టత
- ఒక్కో ఉమ్మడి జిల్లాకు 20 మందికి తగ్గకుండా ఆశావహులు
- ఢిల్లీలో తెలంగాణ నేతల భేటీల తర్వాత గాంధీభవన్ వర్గాల్లో కొత్త చర్చ



హైదరాబాద్: నామినేటెడ్ పోస్టుల భర్తీ ఎప్పుడనేది అధికార కాంగ్రెస్ పార్టీ నేతల్లో గుబులు పుట్టిస్తోంది. ముఖ్యంగా గత నెలలో పదవీకాలం పూర్తయిన కార్పొరేషన్ చైర్మన్లు, ఇప్పటి వరకు భర్తీ చేయని కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఎప్పుడు ప్రకటిస్తారనే విషయంలో కంగాళీ ఏర్పడింది. అసలు ఈ పోస్టుల భర్తీ ఉంటుందా ? ఉంటే ఎప్పుడు? ప్రాతిపదికలేమిటి? గతంలో పనిచేసిన వారికి మళ్లీ అవకాశమిస్తారా? పూర్తిగా కొత్త వారిని మిగతా 2 లో

# "మీ అభివృద్ధి కోసం నిలబడుతా

## పది మందికి మేలు చేయాలన్న ఆలోచన నాకుంది

- గత పాలనను, ఈ రెండేళ్ల పాలనను బేరీజు వేసుకోవాలి
- మంచి చేయడానికి చిత్తశుద్ధి కావాలి
- సొంతింటి కల నెరవేరడానికి నూటికి నూరు శాతం అండగా నిలబడుతాం
- గత ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వేటినీ నిలిపివేయలేదు
- ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకునే అవకాశం వచ్చింది
- "కూకట్‌పల్లి ప్రాంత ప్రజలకు ఏం కావాలన్నా పనులు చేయించుకోండి



హైదరాబాద్: నిషేధిత జాబితాల్లో ఉన్న భూములకు సంబంధించి హక్కుదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. నిషేధిత జాబితా (22 ఏ చేరిన భూముల సర్వే నంబర్లకు బై-నంబర్లు ఇచ్చి హక్కుదారుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కోర్ అర్బన్ #CURE ప్రాంత పరిధిలో హైదరాబాద్ కూకట్‌పల్లి మిగతా 2 లో




2లో

## ప్రజలకు అందుబాటులోకి

## సనత్‌నగర్ 'టిమ్స్'..

### 17న ప్రారంభించనున్న రేవంత్‌రెడ్డి

- రూ.1,070 కోట్ల వ్యయంతో 1,082 పడకలతో నిర్మాణం
- మొదట 582 పడకలతో సేవలు
- అక్టోబర్‌కు పూర్తిస్థాయిలో అందుబాటు
- నిమ్స్ తరహాలో స్వయంప్రతిపత్తి హోదాతో కార్యకలాపాలు

హైదరాబాద్: నగర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో నిర్మించిన సనత్‌నగర్‌లోని మర్రి చెన్నారెడ్డి




2లో

## ప్రత్యేక భద్రతా ఫీచర్లు .. క్యూఆర్ కోడ్‌తో డిజిటల్ ధ్రువీకరణ

## ఇక 'స్మార్ట్'గా రేషన్ కార్డు

- నేడు సంగారెడ్డిలో సీఎం చేతుల మీదుగా అందజేత
- 'గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ'అనే పదాలను ఉబ్బెత్తుగా ముద్రించారు
- చేతితో తడిమినప్పుడు ఈ అక్షరాలు స్పష్టంగా తెలుస్తాయి
- నకిలీ కార్డుల తయారీని అడ్డుకోవడం, ప్రజా పంపిణీ వ్యవస్థలో లబ్దిదారుల గుర్తింపును బలోపేతం చేయడం లక్ష్యం

## భారత్ గురించి ప్రపంచం ఏమనుకుంటోంది?
# 36 దేశాల సర్వేలో ఆసక్తికర విషయాలు!

ఢిల్లీ: ప్రపంచ దేశాల దృష్టిలో భారత్ ఎలా ఉంది? మన దేశంపై ఎవరికెంత అభిమానం? ఎవరు వ్యతిరేకంగా ఉన్నారు? ఈ ప్రశ్నలకు తాజాగా విడుదలైన 'ప్యూ రీసెర్చ్ సెంటర్' సర్వే ఆసక్తికర సమాధానాలు ఇచ్చింది. 36 దేశాల్లో 42 వేల మందికిపైగా అభిప్రాయాలను సేకరించిన ఈ సర్వేలో.. భారత్‌పై సానుకూలతే ఎక్కువగా కనిపించింది. ఈ దేశాల్లో భారత్‌పై సగటున 45 శాతం మంది సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశారు. 41 శాతం మంది ప్రతికూలంగా స్పందించారు. భారత్‌కు అత్యధిక మద్దతు శ్రీలంకలో కనిపించింది. అక్కడ ఏకంగా 79 శాతం మంది భారత్‌పై సానుకూల అభిప్రాయం వెల్లడించారు. కేవలం 11 శాతం మందే వ్యతిరేకంగా స్పందించారు. 2024లో భారత్‌పై సానుకూలంగా ఉన్న శ్రీలంక వాసుల సంఖ్య 65 శాతం కాగా.. ఇప్పుడు అది 79 శాతానికి పెరిగింది. కెన్యాలో 71 శాతం, బ్రిటన్‌లో 71 శాతం, జర్మనీలో 63 శాతం, ఇజ్రాయెల్‌లో 60 శాతం, ఇటలీలో 56 శాతం, స్వీడన్‌లో 55 శాతం మంది భారత్‌పై సానుకూలంగా ఉన్నారు. జపాన్‌లో 55 శాతం, థాయ్‌లాండ్‌లో 55 శాతం, సింగపూర్‌లో 51 శాతం, ఇండోనేషియాలో 50 శాతం మంది భారత్‌ను సానుకూల దేశంగా భావిస్తున్నారు. అయితే పాకిస్థాన్ మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంది. అక్కడ 91 శాతం మంది భారత్‌పై ప్రతికూల అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం 7 శాతం మందే సానుకూలంగా స్పందించారు. భారత్-పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ ఫలితం పెద్దగా ఆశ్చర్యం కలిగించలేదు. బంగ్లాదేశ్‌లో 42 శాతం మంది భారత్‌కు అనుకూలంగా ఉండగా.. 51 శాతం మంది వ్యతిరేకంగా ఉన్నారు. అమెరికాలో అభిప్రాయాలు దాదాపు సమానంగా ఉన్నాయి. 50 శాతం మంది భారత్‌పై ప్రతికూలంగా స్పందించగా.. 45 శాతం మంది సానుకూలంగా ఉన్నారు. 2023లో భారత్‌పై సానుకూలంగా ఉన్న అమెరికన్ల సంఖ్య 51 శాతం ఉండగా.. 2026లో 45 శాతానికి తగ్గింది. మొత్తంగా చూస్తే ఆసియా, ఆఫ్రికాలో భారత్‌కు మంచి ఆదరణ కనిపించింది. యూరప్, అమెరికాలో మాత్రం అభిప్రాయాలు మిశ్రమంగా ఉన్నాయి. పొరుగు దేశాల్లో పాకిస్థాన్ అత్యంత ప్రతికూల వైఖరితో ప్రత్యేకంగా నిలిచింది.

# రాహుల్ గాంధీకి భారీ ఊరట.. సావర్కర్ వ్యాఖ్యల కేసు కొట్టేసిన సుప్రీం

ఢిల్లీ: సావర్కర్‌పై వ్యాఖ్యలకు సంబంధించి కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనపై కొనసాగుతున్న క్రిమినల్ పరువునష్టం కేసును సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. కేసు కొనసాగించేందుకు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం నుంచి తప్పనిసరిగా తీసుకోవాల్సిన అనుమతి పొందలేదని కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షీల్ నాగు ధర్మాసనం శుక్రవారం ఈ మేరకు తీర్పు ఇచ్చింది. అవసరమైన ప్రభుత్వ అనుమతి లేకుండా కేసు కొనసాగించలేమని పేర్కొంటూ రాహుల్ గాంధీ పిటిషన్‌ను అనుమతించింది. దీంతో దిగువ కోర్టు జారీ చేసిన సమన్లను కూడా రద్దు చేసింది. 2022లో మహారాష్ట్రలో సాగిన భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ సావర్కర్‌పై వ్యాఖ్యలు చేశారు. సావర్కర్ బ్రిటీషర్లకు సేవకుడిగా వ్యవహరించారని, బ్రిటీష్ ప్రభుత్వం నుంచి పెన్షన్ తీసుకునేవారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై న్యాయవాది నృపేంద్ర పాండే దిగువ కోర్టును ఆశ్రయించారు. రాహుల్ వ్యాఖ్యలు పరువునష్టం కలిగించడంతో పాటు వర్గాల మధ్య విభేదాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదు చేశారు. దీంతో దిగువ కోర్టు ప్రాథమికంగా కేసు విచారణకు అర్హమైనదేనని భావించింది. భారతీయ శిక్షాస్మృతిలోని 153ఏ, 505 సెక్షన్ల కింద రాహుల్‌కు సమన్లు జారీ చేసింది. అయితే సుప్రీంకోర్టు విచారణలో కీలక లోపం బయటపడింది. ఈ సెక్షన్ల కింద కేసు కొనసాగించేందుకు అవసరమైన ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వ అనుమతి తీసుకోలేదని తేలింది. దీంతో ఆ లోపాన్ని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు మొత్తం క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను రద్దు చేసింది.

## నీరే మాకు ఆధారం.. భారత్ ఏకపక్ష
# నిర్ణయాలను అడ్డుకుంటాం: హెహబాజ్ షరీఫ్

ఢిల్లీ: సింధు నదీ జలాల ఒప్పందం వివాదంపై భారత్‌ను ఉద్దేశించి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌కు నీరే ప్రధానమైన జీవనాధారమని, నదీ జలాల విషయంలో తమ దేశానికి వర్తించే హక్కులపై రాజీ పడే ప్రసక్తి లేదని ఆయన తేల్చి చెప్పారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ... సింధు నదీ జలాల ఒప్పందంలో మార్పులు చేయడం కానీ, పాకిస్థాన్‌కు వచ్చే నీటి ప్రవాహాన్ని అడ్డుకోవడం లేదా డైవర్ట్ చేయడం కానీ చేస్తే దాన్ని తమ దేశం ఏమాత్రం సహించదని స్పష్టం చేశారు. తమకు 'నీరే రెడ్ లైన్' అని, ఈ విషయంలో భారత్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. పహల్‌గామ్ ఉగ్రదాడి అనంతరం భారతదేశం సింధు నదీ జలాల ఒప్పందాన్ని సవరించాలని లేదా పునఃసమీక్షించాలని కోరుతూ పాకిస్థాన్‌కు నోటీసులు పంపిన నేపథ్యంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. 60 ఏళ్ల నాటి ఈ ఒప్పందంలో మార్పులు తెచ్చేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలను పాకిస్థాన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తమ నీటి హక్కులను కాపాడుకోవడానికి దౌత్యపరంగా, చట్టపరంగా అన్ని వేదికలపైనా పోరాడతామని షరీఫ్ పేర్కొన్నారు.

## ప్రజలకు అందుబాటులోకి సనత్‌నగర్ 'టిమ్స్'..
# 17న ప్రారంభించనున్న రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: నగర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో నిర్మించిన సనత్‌నగర్‌లోని మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎంసీఆర్ టిమ్స్) ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ నెల 17వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వ ఛాతీ ఆసుపత్రి ప్రాంగణంలో 22.6 ఎకరాల విస్తీర్ణంలో రూ.1,070 కోట్ల భారీ బడ్జెట్‌తో దీన్ని నిర్మించారు. మొత్తం 1082 పడకల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ ఆసుపత్రిలో తొలిదశలో 582 పడకలతో సేవలను ప్రారంభించనున్నారు. మిగిలిన 500 పడకలు ఈ ఏడాది అక్టోబర్ నాటికి అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. ఇప్పటికే మే నెల నుంచి ఓపీ విభాగంలో ట్రయల్ రన్ నిర్వహిస్తుండగా, రోజూ 200 నుంచి 250 మంది వరకు రోగులు చికిత్స పొందుతున్నారు. ఈ ఆసుపత్రి ప్రధానంగా నాలుగు కీలక విభాగాలకు కేంద్రంగా నిలవనుంది. కార్డియాక్ (గుండె సంబంధిత), నెఫ్రాలజీ-యూరాలజీ (మూత్రపిండాల సంబంధిత), అవయవ మార్పిడి, ట్రామా విభాగాల్లో ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నారు. వీటికి అనుబంధంగా మరో 37 విభాగాలు పనిచేస్తాయి. ఈ ఆస్పత్రికి నిమ్స్ తరహాలోనే స్వయంప్రతిపత్తి హోదా కల్పించారు. దీంతో నిధులను సొంతంగా సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అయితే, తొలి ఐదారేళ్ల పాటు ప్రభుత్వం గ్రాంట్ల రూపంలో ఆర్థిక సహాయం అందిస్తుంది. వాస్తవానికి, గత ఏడాది డిసెంబర్‌లో, ఆ తర్వాత ఉగాదికి ఈ ఆసుపత్రిని ప్రారంభించాలని భావించినా, పనులు పూర్తికాకపోవడంతో వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు అన్ని పనులు పూర్తికావడంతో ప్రభుత్వం దీనిని ప్రారంభించేందుకు సిద్ధమైంది.

# త్వరలో పార్టీ, కేంద్ర కేబినెట్‌లో మార్పులకు సన్నాహాలు

ఢిల్లీ: పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో కీలక బిల్లులను ఆమోదింపజేసుకోవడంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి అనూహ్యంగా ఎదురుదెబ్బ తగిలింది. ఎఫ్‌సీఆర్‌ఏ, డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ వంటి కీలక బిల్లుల విషయంలో ముందుకు వెళ్లలేకపోవడంతో బీజేపీ నాయకత్వం ఆత్మరక్షణలో పడినట్టు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో నష్ట నివారణ చర్యలకు దిగిన ప్రధాని మోదీ, త్వరలో పార్టీలోనూ, కేంద్ర కేబినెట్‌లోనూ మార్పులకు శ్రీకారం చుట్టనున్నారని తెలుస్తోంది. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సీఆర్‌ఏ) సవరణ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. అంతర్జాతీయంగానూ ఒత్తిడి రావడంతో కేంద్రం ఈ బిల్లును ప్రస్తుతానికి పక్కనపెట్టినట్టు సమాచారం. మరోవైపు, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీ తీర్మానం చేయడంతో, ఈ బిల్లుకు పరోక్షంగా మద్దతివ్వాలనుకున్న డీఎంకే కూడా పునరాలోచనలో పడింది. ఇది కూడా కేంద్రానికి ప్రతికూలంగా మారింది. కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలతో ప్రతిపక్షాలు మరింత బలం పుంజుకుని ఉభయ సభలను స్తంభింపజేశాయి. ఈ పరిణామాల నేపథ్యంలో హోంమంత్రి అమిత్ షా పార్లమెంటుకు రాకపోవడం, ప్రధాని మోదీ తన కార్యాలయానికే పరిమితం కావడంతో బీజేపీ ఆత్మరక్షణలో పడిందనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ప్రతిపక్షాల దాడి సమయంలో కొందరు విధేయులైన ఎంపీలు మినహా, పార్టీ సీనియర్ నేతలు మౌనంగా ఉండటం కూడా మోదీ శిబిరంలో కలవరం రేపినట్టు తెలుస్తోంది. ఈ ఎదురుదెబ్బ నుంచి కోలుకుని, తిరిగి బలం పుంజుకునేందుకు ప్రధాని మోదీ రాబోయే మూడు నెలల్లో కీలక చర్యలు చేపట్టనున్నారని సమాచారం. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ఎన్నికలు జరగనున్న ఉత్తరప్రదేశ్‌పై మోదీ, అమిత్ షా పూర్తి దృష్టి సారించారు. ఈ దిశగానే పార్టీ, కేబినెట్‌లో మార్పులు ఉండబోతున్నాయని పార్టీ వర్గాలు అంటున్నాయి. త్వరలోనే యూపీలో భారీ ఎత్తున ఎన్డీఏ సమావేశం నిర్వహించనున్నారు. ఈ నెలాఖరులోపు పార్టీపరమైన మార్పులు, చేర్పులు ప్రకటించడంతో పాటు, కేంద్ర కేబినెట్ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను కూడా వేగవంతం చేయనున్నారని తెలుస్తోంది. అదే సమయంలో, పార్టీలో కొంతకాలంగా దూరంగా ఉంటున్న సీనియర్ నేతలను సైతం తిరిగి విశ్వాసంలోకి తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే మాజీ స్పీకర్ సుమిత్రా మహాజన్, అహ్లూవాలియా వంటి నేతలతో ప్రధాని చర్చలు జరిపినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

## 22 కి.మీ. రోడ్డుకు రూ. 1,519 కోట్లు
# ఖర్చు చూపిస్తున్నారు: అంబటి రాంబాబు

అమరావతి: అమరావతి రాజధాని నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పన పేరుతో కూటమి ప్రభుత్వం భారీగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. గుంటూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, అమరావతి అనేది అద్భుత నగరం ఎంతమాత్రం కాదని అన్నారు. అది కేవలం అవినీతి, దోపిడీకి నిలయంగా మారిందని విమర్శించారు. రాజధాని నిర్మాణాలు ఎప్పటికీ పూర్తి కావని... తాత్కాలిక భవనాలు, స్టీల్ బ్రిడ్జిల పేరుతో అప్పులు చేసి మరీ వేల కోట్ల రూపాయలు తగలేస్తున్నారని అంబటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రహదారుల నిర్మాణంపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తూ, 22 కిలోమీటర్ల రోడ్డుకు రూ. 1,519 కోట్ల ఖర్చు చూపిస్తున్నారని విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కిలోమీటర్ రోడ్డుకు రూ. 180 కోట్లు ఖర్చు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు సరైన న్యాయం జరగలేదని, కమీషన్ల కోసమే అంచనాల బడ్జెట్‌ను పెంచుకుంటూ పోతున్నారని మండిపడ్డారు.

# అమరావతిలో అగ్నిమాపక విభాగానికి సరికొత్త శక్తి

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేసిన సుమారు రూ.40 కోట్ల విలువైన 58 అగ్నిమాపక వాహనాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. సీడ్ యాక్సెస్ రోడ్డులో ఫైర్ సేఫ్టీ వాహనాలకు సీఎం జెండా ఊపారు. అగ్నిమాపక శాఖ అధికారులు ఆ వాహనాల ప్రత్యేకతలను సీఎంకు వివరించారు. అలాగే గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితులకు ఉపయోగపడేలా... ప్రమాద ప్రాంతాలకు వేగంగా చేరుకుని తక్షణమే అగ్నిమాపక సేవలు అందించేలా రూ.18.68 కోట్ల విలువైన 25 అధునాతన అగ్నిమాపక వాహనాలు అందుబాటులోకి వచ్చాయని అధికారులు తెలిపారు. పెద్ద అగ్నిప్రమాదాల సమయంలో నిరంతర నీటి సరఫరాకు ఉపయోగపడేలా రూ.14.79 కోట్ల విలువైన 20 వాటర్ బౌజర్లను సిద్దంగా ఉంచుకున్నామని సీఎంకు అధికారులు చెప్పారు. ఒక్కో వాటర్ బౌజర్ 14 వేల లీటర్ల నీటిని తరలించే సామర్థ్యం కలిగి ఉంటాయని... పట్టణ, పారిశ్రామిక ప్రాంతాల్లో మంటలను అదుపు చేయడంలో ఇవి కీలకంగా వ్యవహరిస్తాయని



తెలిపారు. ఇరుకైన, రద్దీగా ఉండే ప్రాంతాల్లోనూ వేగంగా చేరుకునేలా రూ.6.37 కోట్ల విలువైన 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ ఫైర్ ఫైటింగ్ వాహనాలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించినట్టు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మొత్తం రూ.252.86 కోట్ల వ్యయంతో దశలవారీగా ఆధునిక వాహనాలు, పరికరాలను సమకూరుస్తున్నాం. తొలిదశలో రూ.33 కోట్ల వ్యయంతో 65 అగ్నిమాపక వాహనాలను ఇప్పటికే అందుబాటులోకి తెచ్చాం. రెండో దశలో రూ.40 కోట్లతో 58 వాహనాలను ఇప్పుడే ప్రారంభించుకున్నాం. ఇక త్వరలో మూడో దశలోనూ మరిన్ని అగ్నిమాపక వాహనాలు, ఫైర్ ఫైటింగ్ పరికరాలను అందుబాటులోకి తీసుకురానున్నాం. వీటితో పాటు ఫైర్ స్టేషన్లల్లో మౌలిక వసతులపైనా ప్రత్యేక దృష్టి సారించాం. రాష్ట్రంలో 17 కొత్త ఫైర్ స్టేషన్ భవనాల నిర్మాణం జరుగుతుండగా, ఒక్కో భవనానికి రూ.2.25 కోట్ల చొప్పున ఖర్చు పెడుతున్నాం. వీటిలో ఆరు భవనాల నిర్మాణం పూర్తయింది. మరో 36 ఫైర్ స్టేషన్లను ఆధునీకరిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా అగ్నిమాపక సేవల మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి అనిత, అగ్నిమాపక శాఖ డీజీ వెంకటరమణ సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# "మీ అభివృద్ధి కోసం నిలబడుతా

మొదటి పేజి తరువాయి

సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కోర్ అర్బన్ #CURE ప్రాంత పరిధిలో హైదరాబాద్ కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్లు (టవర్స్) నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ గారితో పాటు ప్రజాప్రతినిధుల సమక్షంలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నిషేధిత జాబితాలో పెట్టిన భూముల సమస్యను ప్రస్తావించారు. "ఏదైనా కారణంగా మీ భూమి 22 ఏ లో చేరి ఉంటే, కొనుగోలు చేసిన హక్కుదారుల స్థలాలు ఎక్కడికీ పోవు. నేను హామీ ఇస్తున్నా. కోర్టు కేసుల్లో ఉన్న భూములకు సంబంధించి సర్వే నంబర్‌లో వచ్చిన మొత్తం భూములను నిషేధిత జాబితాలో చేర్చారు. కోర్టు కేసులున్న స్థలాల వరకు పక్కనపెట్టి మిగతా వాటికి బైనెంబర్లు ఇచ్చి పరిష్కరిస్తున్నారు. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.." అని ముఖ్యమంత్రి గారు స్పష్టం చేశారు. "కూకట్‌పల్లి ప్రాంత ప్రజలకు ఏం కావాలన్నా పనులు చేయించుకోండి. ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకునే అవకాశం వచ్చింది. ఈ ప్రాంతంలో రోడ్లు, ఫ్లైఓవర్లు, చెరువుల పునరుద్ధరణ, విద్య కోసం పాఠశాలలు, కాలేజీలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం అవసరమున్న పరిశ్రమల విషయంలోనైనా నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా చూడాలి" అని ముఖ్యమంత్రి వేదికపైనున్న మంత్రి శ్రీధర్ బాబు కి సూచించారు. "అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రజలు కూడా గత పాలనను, ఈ రెండేళ్ల పాలనను బేరీజు వేసుకోవాలి. గత ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వేటినీ నిలిపివేయలేదు. అదనంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం" అని సంక్షేమ పథకాలను వివరించారు. "రాష్ట్రంలో 3.28 కోట్ల మంది ప్రజలకు ప్రతి వ్యక్తికి ఒక్కొక్కరికి 6



కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తున్నాం. 200 యూనిట్లు ఉచిత కరెంట్ ఇస్తున్నాం. రూ. 500 లకే సిలిండర్ అందజేస్తున్నాం. కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశాం. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల ఉద్యోగ, ఉపాధి కోసం చదువుల కోసం వెళ్లేవారు నెలకు ఆరేడు వేలు ఆదా చేసుకుంటున్నారు. ఇప్పటికే ఆర్టీసీకి 12 వేల కోట్లు చెల్లించాం. స్వయం సహాయక సంఘాలు 65 వేల కోట్ల బ్యాంకు లింకేజీ ఇచ్చి రూ. 2500 కోట్ల వడ్డీ చెల్లించాం. మహిళా సంఘాల పేరిట వెయ్యి బస్సులు కొనిచ్చి ఆర్టీసీకి అద్దెకిప్పించాం. వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటుకు అవకాశం కల్పించాం. ఆదిలాబాద్ అడవుల నుంచి అచ్చంపేట వరకు ఆడబిడ్డలు తయారు చేసిన వస్తువులను విక్రయించుకోవడానికి శిల్పారామంలో మూడున్నర ఎకరాల్లో ఇందిరా మహిళా బజార్ల ఏర్పాటుకు విలువైన స్థలమిచ్చాం. రెండేండ్లు తిరిగేలోపు ప్రభుత్వానికి సంబంధించి అన్ని శాఖల్లో రెండేళ్లు తిరిగేలోపు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. కూకట్‌పల్లిలో వందల కోట్ల విలువ చేసే 11 ఎకరాల భూమిలో మంచి సంకల్పంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మించే అద్భుతమైన కార్యక్రమం చేపట్టాం. నగరంలో నిరుపేదలు ఎవరు ఎక్కడ నివసిస్తున్నారో వారికి అక్కడే ఇండ్లు ఇవ్వాలని సంకల్పించాం. పేదల కోసం నిర్మించే ఇండ్లకయ్యే రిజిస్ట్రేషన్ చార్జీలను కూడా రద్దు చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మంత్రులకు సూచించారు. ఇప్పుడు నిర్మించే ఇళ్లకు సంబంధించి నిరుపేదలకు స్థలం మొత్తం ఉచితంగా అందిస్తున్నాం. నిర్మాణానికి అయ్యే వ్యయంలో ఐదారు లక్షలు లబ్ధిదారులు భరిస్తే నిర్మాణం జరుగుతున్నప్పుడు ఎలా సాగుతుందో ఎప్పుడైనా పరిశీలించే హక్కుదారులవుతారు" అని వివరించారు. "నిరుపేదలు ఉండడానికి సొంత ఇళ్లు ఇవ్వాలన్న ఆలోచనతో ముందుకు వెళుతున్నాం. సొంతింటి కల నెరవేరడానికి నూటికి నూరు శాతం అండగా నిలబడుతాం. మొదటి విడతగా కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మేడ్చల్, కంటోన్మెంట్, ఎల్బీనగర్, ఉప్పల్ లాంటి అత్యధికంగా పేదలు ఉండే ప్రాంతాలు, ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల నుండి పనులు చేయడానికి ఇక్కడికి వలసలు వచ్చిన ప్రాంతాల్లో ఉండటానికి మంచి ఇల్లు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది. గతంలో ఏదైనా పని చేయాలంటే గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్.. ఇలా తిరగడానికే సమయం సరిపోయేది. అందుకే ప్రజల సౌలభ్యం కోసం సైబరాబాద్ కమిషనరేట్‌ను ఏర్పాటు చేశాం" అని చెప్పారు. "మీ అభివృద్ధి కోసం నిలబడుతా. పది మందికి మేలు చేయాలన్న ఆలోచన నాకుంది. మంచి చేయడానికి చిత్తశుద్ధి కావాలి. మంచి ఆలోచన కావాలి. విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు నడిపించడానికి రోజుకు 18 గంటలు పనిచేయడానికి దేవుడు శక్తినిచ్చారు. అందుకు ప్రజలు.. మీరూ ఆశీర్వదించండి" అని ముఖ్యమంత్రి గారు కోరారు.

## రాష్ట్రంలోని 130 జలాశయాల్లో
# పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుపై అధ్యయనం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను ఇంధన రంగంలో అగ్రగామిగా నిలబెట్టే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని 130 జలాశయాల్లో పంప్డ్ స్టోరేజ్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు గల అవకాశాలు, సాధ్యాసాధ్యాలపై సమగ్రంగా అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం ఇంధన శాఖ పనితీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ దిశానిర్దేశం చేశారు. పోలవరం ప్రాజెక్టు వద్ద పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు ఏర్పాటు ప్రతిపాదనపై చర్చిస్తూ, రాష్ట్రంలోని ఇతర జలాశయాల వద్ద కూడా ఇలాంటి ప్రాజెక్టుల ఆర్థిక సాధ్యతపై నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా జలాశయాల నుంచి విద్యుదుత్పత్తికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ ఉత్పత్తి కొనసాగేలా ముందుగానే అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పారిశ్రామికీకరణ వేగవంతం అవుతున్నందున, ప్రతి ఆరేళ్లకు విద్యుత్ వినియోగం రెట్టింపు అయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. పెరుగుతున్న ఈ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని, తక్కువ ధరకే విద్యుత్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అదే సమయంలో విద్యుత్ పంపిణీ నష్టాలను మరింత తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సౌర విద్యుత్ ఉత్పత్తిని గరిష్ఠ స్థాయికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 'పీఎం సూర్య ఘర్' పథకం కింద సెప్టెంబర్ నాటికి 6 లక్షల సోలార్ కనెక్షన్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ పథకం కిందకు రాని మరో మూడు లక్షల కనెక్షన్లను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. దీంతోపాటు, మరో 10 లక్షల కనెక్షన్ల కోసం కేంద్రానికి దరఖాస్తు చేయాలని అధికారులకు సూచించారు. 'పీఎం-కుసుమ్' పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయడంతో పాటు, అదనంగా 2,000 మెగావాట్ల సామర్థ్యం కోసం కేంద్రాన్ని అభ్యర్థించాలని తెలిపారు. తక్కువ ఖర్చుతో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసే వ్యవస్థను రూపొందించేందుకు సౌర, పవన, పంప్డ్ స్టోరేజ్ వనరులను అనుసంధానం చేయాల్సిన అవసరాన్ని చంద్రబాబు నొక్కిచెప్పారు. ఈ ఏడాది సగటు విద్యుత్ కొనుగోలు ఖర్చును యూనిట్‌కు రూ. 4.60కి, 2029 నాటికి రూ. 4కి తగ్గించాలని స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. రాష్ట్రంలోని ఆరు విద్యుత్ సంస్థల (యుటిలిటీల) పనితీరును మెరుగుపరిచేందుకు 'పనితీరు ఆధారిత రేటింగ్' విధానాన్ని ప్రవేశపెట్టాలని సూచించారు. ప్రతి సంస్థకు స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి, అగ్రశ్రేణి కార్పొరేట్ సంస్థలతో పోటీపడేలా వాటిని తీర్చిదిద్దాలని అన్నారు. ఈ సందర్భంగా, విద్యుత్ కొనుగోళ్లలో ఆప్టిమైజేషన్ ద్వారా రూ. 234 కోట్లు ఆదా అయినట్లు, సకాలంలో చెల్లింపులు చేయడం వల్ల రిబేట్ల రూపంలో మరో రూ. 100 కోట్లు ఆదా అయినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

# నామి'లేట్'డ్ పదవులు ఎప్పుడు?

హైదరాబాద్: నామినేటెడ్ పోస్టుల భర్తీ ఎప్పుడనేది అధికార కాంగ్రెస్ పార్టీ నేతల్లో గుబులు పుట్టిస్తోంది. ముఖ్యంగా గత నెలలో పదవీకాలం పూర్తయిన కార్పొరేషన్ చైర్మన్లు, ఇప్పటి వరకు భర్తీ చేయని కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఎప్పుడు ప్రకటిస్తారనే విషయంలో కంగాళీ ఏర్పడింది. అసలు ఈ పోస్టుల భర్తీ ఉంటుందా ? ఉంటే ఎప్పుడు? ప్రాతిపదికలేమిటి? గతంలో పనిచేసిన వారికి మళ్లీ అవకాశమిస్తారా? పూర్తిగా కొత్త వారిని నియమిస్తారా? తదితర ప్రశ్నలు కాంగ్రెస్ నేతలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇటీవల ఢిల్లీలో జరిగిన సమావేశాల అనంతరం ఆగస్టులో పార్టీ పదవులు భర్తీ చేసి, సెప్టెంబర్‌లో నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని ప్రకటించినా, ఆశావహుల్లో మాత్రం సందేహాలు వెంటాడుతూనే ఉన్నాయి. అసలు ఇప్పట్లో కార్పొరేషన్ చైర్మన్ పదవులు భర్తీ చేసేది లేదని ఓ ముఖ్య నేత ఇటీవల బహిరంగంగానే వ్యాఖ్యానించడం ఈ కంగాళీకి కారణమవుతోంది. అయితే, సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 19నుంచి విదేశీ పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో ఈలోపే కొన్ని నామినేటెడ్ పోస్టులను ప్రకటిస్తారనే చర్చ ఆశావహులకు కొంత ఊరటనిస్తున్నా అది జరుగుతుందా లేదా అనే మీమాంస మాత్రం వారిని వెంటాడుతుండడం గమనార్హం. అవకాశం ఎదురుచూస్తున్న వారి జాబితా చాంతాడంత కనిపిస్తోంది. కొత్తగా అవకాశం కోసం ఎదురుచూస్తున్న నేతలే ఉమ్మడి జిల్లాకు ఓ 20 మందికి తగ్గకుండా ఉన్నారంటే అతిశయోక్తి కాదు. పిడమర్తి రవి, నాగా సీతారాములు, సాధు రమేశ్‌రెడ్డి, వక్కలగడ్డ చంద్రశేఖర్, కమర్థపు మురళి (ఖమ్మం), గౌరి సతీష్, అయిల్ల శ్రీనివాస్‌గౌడ్ (రంగారెడ్డి), సీఎన్‌రెడ్డి, పల్లె లక్ష్మణ్‌కుమార్, బొల్లు కిషన్ (హైదరాబాద్), కొక్కిరాల విశ్వప్రసాద్ , దుర్గం భాస్కర్, రేఖానాయక్, పురాణం సతీశ్‌కుమార్ (ఆదిలాబాద్), వినయ్‌రెడ్డి, మార చంద్రమోహన్‌రెడ్డి, ఏబీ శ్రీనివాస్, మునిపల్లి సాయారెడ్డి, అరికెల నర్సారెడ్డి (నిజామాబాద్), కర్ల సత్యప్రసన్నరెడ్డి, ఆకారపు భాస్కర్‌రెడ్డి, ఊట్కూరు నరేందర్‌రెడ్డి (కరీంనగర్), పున్నా కైలాష్ నేత, కొండేటి మల్లయ్య, గుమ్ముల మోహన్‌రెడ్డి, లక్ష్మి నారాయణరెడ్డి, చనగాని దయాకర్ (నల్లగొండ), ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి, ఈవీ శ్రీనివాస్, ఐత ప్రకాశ్‌రెడ్డి, కొనగాల మహేశ్ (కరీంనగర్)ల పేర్లు ఈ జాబితాలో ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరితో పాటు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గతంలో పార్టీ అధ్యక్షులుగా పనిచేసిన వారు కలిపి ప్రతి జిల్లాలో 20 మందికి తగ్గకుండా ఆశావహులు కనిపిస్తున్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన తెలంగాణ ముఖ్య నేతల భేటీ అనంతరం గాంధీభవన్ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. గతంలో నామినేటెడ్ పదవులతో సహా ఎలాంటి కీలక విషయంలోనైనా సీఎం, టీపీసీసీ చీఫ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జులు నిర్ణయం తీసుకునే ఆనవాయితీ కాంగ్రెస్ పార్టీలో ఉంది. అయితే, ఇటీవల ఢిల్లీలో జరిగిన సమావేశంలో టీపీసీసీ సమన్వయ కమిటీలో చర్చించిన తర్వాతే పదవుల భర్తీపై తుది నిర్ణయానికి రావాలని రాష్ట్ర పార్టీ నాయకత్వానికి అధిష్టానం స్పష్టం చేసిందని తెలుస్తోంది.

## ప్రత్యేక భద్రతా ఫీచర్లు ..
# క్యూఆర్ కోడ్‌తో డిజిటల్ ధ్రువీకరణ




హైదరాబాద్: ప్రజా పంపిణీ వ్యవస్థలో లబ్దిదారుల గుర్తింపును మరింత పటిష్టం చేయడంతోపాటు నకిలీ రేషన్ కార్డులకు అడ్డుకట్ట వేసేలా తెలంగాణ ప్రభుత్వం కొత్త ఫుడ్ సెక్యూరిటీ కార్డు (స్మార్ట్ రేషన్‌కార్డు)లో పలు భద్రతా ఫీచర్లను పొందుపరిచింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం సంగారెడ్డిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా కొత్త స్మార్ట్ రేషన్‌కార్డులను అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్డులో కనిపించే భద్రతా అంశాలతోపాటు సాధారణంగా గుర్తించలేని రహస్య భద్రతా గుర్తులు, స్పర్శ ద్వారా గుర్తించే సాంకేతికత, డిజిటల్ ధ్రువీకరణ వంటి పద్ధతులను కార్డులో వినియోగించారు. కార్డుపై తెలంగాణ ప్రభుత్వ చిహ్నంతో కూడిన హోలోగ్రామ్‌ను ముద్రించారు. అలాగే జారీ చేసే అధికారి అయిన పౌరసరఫరాల కమిషనర్ అధికారిక సంతకాన్ని కూడా కార్డులో పొందుపరిచారు. దీంతో కార్డు ప్రామాణికతను నిర్ధారించడం, నకిలీ కార్డుల తయారీని అడ్డుకోవడం, ప్రజా పంపిణీ వ్యవస్థలో లబ్దిదారుల గుర్తింపును బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. 'గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ'అనే పదాలను ఉబ్బెత్తుగా ముద్రించారు. చేతితో తడిమినప్పుడు ఈ అక్షరాలు స్పష్టంగా తెలుస్తాయి. అలాగే కార్డులో మైక్రో ప్రింటెడ్ టెక్స్ట్‌ను కూడా ఉపయోగించారు. అతి చిన్న పరిమాణంలో ఉండే ఈ అక్షరాలు సాధారణంగా కంటికి స్పష్టంగా కనిపించవు. పెద్దదిగా పరిశీలించినప్పుడు మాత్రమే చదవగలిగేలా ఉంటాయి. సాధారణ ప్రింటర్లతో నకిలీ చేయడం కష్టంగా ఉండటంతో ఇది యాంటీ--కాపీ భద్రతా అంశంగా పనిచేస్తుంది.'గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ', 'ఒరిజినల్'వంటి అక్షరాలతో ద్వంద్వ రహస్య చిత్రాలను పొందుపరిచారు. నిర్దిష్ట కోణంలో చూసినప్పుడు లేదా పెద్దదిగా పరిశీలించినప్పుడు మాత్రమే ఇవి కనిపిస్తాయి. కార్డు అసలైనదో కాదో నిర్ధారించేందుకు నిపుణులకు ఈ ఫీచర్ ఉపయోగపడుతుంది. అలాగే తెలంగాణ ప్రభుత్వ చిహ్నంతో వాటర్‌మార్క్‌ను కార్డులో పొందుపరిచారు. కార్డును వెలుతురుకు ఎదురుగా ఉంచినప్పుడు ఈ గుర్తు కనిపిస్తుంది. ప్రభుత్వ పత్రాల్లో సాధారణంగా ఉపయోగించే బలమైన ధ్రువీకరణ భద్రతా విధానాల్లో ఇది ఒకటి. అలాగే సాధారణ వెలుతురులో కనిపించని తెలంగాణ ప్రభుత్వ చిహ్నాన్ని అతినీలలోహిత (యూవీ) కాంతిలో కనిపించేలా ప్రత్యేక సిరాతో ముద్రించారు. యూవీ కాంతి కింద ఈ గుర్తు వెలుగుతుంది. దీంతో రహస్యంగా కార్డును తనిఖీ చేయడంతోపాటు యంత్రాల ద్వారా కూడా వేగంగా ధ్రువీకరించవచ్చు. ఫుడ్ సెక్యూరిటీ కార్డులో లబ్దిదారుల వివరాలను భద్రంగా ధ్రువీకరించేలా ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేశారు. అదీకృత సాఫ్ట్‌వేర్ లేదా స్కానింగ్ వ్యవస్థల ద్వారా మాత్రమే ఇందులోని సమాచారాన్ని ధ్రువీకరించేలా రూపొందించారు. కార్డుకు సంబంధించిన సీరియల్ నంబర్ తదితర డిజిటల్ సమాచారాన్ని ఇందులో భద్రపరచవచ్చు. అ్యదీకృత వ్యవస్థ ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసినప్పుడు మాత్రమే వివరాలను ధ్రువీకరించే అవకాశం ఉంటుంది.

## ప్రాధాన్యతా క్రమంలో 36 ప్రాజెక్టులు
# పూర్తి చేయాలని నిర్ణయం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ సహా రాష్ట్రంలోని ప్రాధాన్యతా ప్రాజెక్టుల పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుల వారీగా జరుగుతున్న పనుల వివరాలను జలవనరుల శాఖ అధికారులు ఆయనకు నివేదించారు. పోలవరం ప్రాజెక్టులో నిన్నటి వరకు 89.9 శాతం సివిల్ పనులు పూర్తయ్యాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఎడమ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయని, ఈసీఆర్‌ఎఫ్ డ్యామ్ గ్యాప్-1, గ్యాప్-2 పనులను శరవేగంగా చేపట్టినట్టు తెలిపారు. ఇటీవల 14 లక్షల క్యూసెక్కుల భారీ వరద ప్రవాహం వచ్చినప్పటికీ, పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా కొనసాగించామని నివేదికలో పేర్కొన్నారు. పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, పలు కీలక సూచనలు చేశారు. డ్యామ్ సైట్ వద్ద రోడ్ల వంటి మౌలిక వసతుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా, ప్రాజెక్టు సమీపంలోని గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ, స్థానికుల మనోభావాలను గౌరవించేలా కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మొత్తం 36 ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయడంపై చర్చించారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు, లోటు వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితి, తాగునీటి సరఫరా, జలధార-జలహారతి కార్యక్రమాల అమలు వంటి అనేక కీలక అంశాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

RNI : APTEL/25/A0108 www.mahinewsindia.com epaper: https://epaper.mahinewsindia.com

## కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్




నంద్యాల, మహి న్యూస్, ఆగస్టు 14: మొక్క ఎలా పెరుగుతుందో అలాగే యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని అలాగే అంది పుచ్చుకోవాలనీ జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా తెలిపారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ ఆవరణంలో (జూ=) కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వృక్షారోపణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనంజయ్, ట్రైనీ కలెక్టర్ ప్రియాంక, జిల్లా అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మనదేశ యువత చాలా తెలివైందని దేశ ప్రగతిలో అత్యంత ముఖ్య కారకలుగా భావింపబడతారని తెలిపారు. మొక్క ఎలా పెరుగుతుందో అలాగ యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. యువత దేశ ప్రగతిలో భాగస్వాములై ఒక్కొక్క రంగంలో వారు విజయం సాధించేలా దేశ అభివృద్ధి వైపు ముందడుగు వేయాలన్నారు. పదిమందికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఈ మొక్క పెరుగుతున్న కొద్దీ నా ఆశయం కూడా నెరవేరుతుందని భావిస్తున్నాను అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటం తో పాటు భవిష్యత్ తరాల వారికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చు అన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి కేవలం ఆర్థిక అభివృద్ధితోనే కాకుండా ప్రజల సంతోష, ఆరోగ్యం, విద్య వంటి ప్రమాణాలతో కూడి ఉంటుందని ప్రజలు సంతోష సూచిక మెరుగుపడేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని కాపాడుకోవాలన్నారు. ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ.. మన దేశంలో ప్రతి ఒక్కరూ విద్యావంతులై, జ్ఞానాన్ని పెంపొందించుకుని, భారతదేశాన్ని జ్ఞానాధారిత ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలని నేను కోరుకుంటున్నాను అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ దిశగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సీఎస్ఆర్ ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేళ పాములపాడులో
# పోలీసుల ముమ్మర తనిఖీలు
### అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట..
### వాహన తనిఖీలతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహణ



పాములపాడు, మహి న్యూస్ ఆగస్టు 14: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పాములపాడు మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఎస్సై పి.తిరుపాలు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో ఎలాంటి సంఘ విద్రోహ, అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా వాహనాలతో పాటు పరిసర ప్రాంతాల్లోని దుకాణాలను కూడా పోలీసులు తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకునేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాహనదారులు నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుల్ తవేశ్వర్, హోంగార్డ్ పవన్ కుమార్ రెడ్డి తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






## లాడ్జీలు, డార్మిటరీలు, బస్టాండ్‌లో విస్తృత పోలీసు తనిఖీలు




కర్నూలు, ఆగస్టు 14: (మహి న్యూస్) కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు శుక్రవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు.



లాడ్జీలు, డార్మిటరీలు, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టి అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. లాడ్జీల్లో బస చేస్తున్న వ్యక్తుల వివరాలను పరిశీలిస్తూ, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా చర్యలు చేపట్టారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణలో భాగంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 112 లేదా డయల్ 100కు, లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు.

# అగాపే ఆశ్రమంలో అన్నదానం

అనంతపురం జిల్లాయాడికి మండలం ఆగస్టు 14:: కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో పేరం లక్ష్మీనారాయణ రెడ్డి 4వ వర్ధంతిని నిమిత్తమై అన్నదానం ఏర్పాటు చేశారు. ఆయన భార్య ప్రమీలమ్మ, కుమారుడు రవీంద్రనాథ్ రెడ్డి, మరియు శ్రీనివాస్ రెడ్డి, నాగార్జున, సాయి, వెంకట్ రెడ్డి, కోన రెడ్డి కుటుంబమంతా కలిసి భోజనాలు సిద్ధం చేయించి ఆశ్రమంలో వృద్ధులకు నిరాశ్రయులకు భోజనాలు వడ్డించారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారు.

## అభివృద్ధిలో భాగంగా చెరువు కట్టమీద కంప చెట్లు తొలగింపు
### మాగేచెరువు "చెరువుకట్ట" మీద కంపచెట్లు తొలగింపు ప్రారంభ కార్యక్రమములో పాల్గొన్న రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్,ఎన్డీఏ కూటమి నాయకులు, నీటి సంఘం నాయకులు



శ్రీ సత్య సాయి జిల్లా : పెనుకొండ : : ప్రతినిధి సురేష్ : ఆగస్టు 14 : సోమందేపల్లి మండలం, మాగేచెరువు పంచాయతీ మాగేచెరువు లో నేడు ఎన్డీఏ కూటమి నాయకులు ఆధ్వర్యములో మాగేచెరువు గ్రామ కట్ట మీద ఉన్న కంపచెట్లు వల్లన రైతులు పొలాలకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్న విషయం బీసీ వెల్ఫేర్ మంత్రి సవితమ్మ దృష్టికి రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ తీసుకురాగా రైతులు ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని అడిగిన వెంటన సంబంధిత ఇరిగేషన్ అధికారులకు 5 లక్షల రూపాయలతో "నీటి సంఘం" ద్వారా పనులు ప్రారంభించాలని ఆదేశాలు ఇవ్వడం తో నేడు బిసి మంత్రి సవితమ్మ ఆశీస్సులతో సోమందేపల్లి మండల ఎన్డీఏ కూటమి నాయకులు,నీటి సంఘం నాయకుల ఆధ్వర్యములో భూమి, జెసిబిలకు పూజలు చేసి పనులను ప్రారంభించిన రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ,ఎన్డీఏ కూటమి నాయకులు మరియు నీటి సంఘం నాయకులు. ఈ కార్యక్రమములో మండల టీడీపీ కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్,చల్లపల్లి రామకృష్ణ,చాకర్లపల్లి శ్రీరాములు,మాజీ సర్పంచ్ బి.నరసింహులు,జనసేన నాయకులు రంగేపల్లి నాగరాజు,ఆయుకట్ట అధ్యక్షులు యం.తిమ్మయ్య,ఉప అధ్యక్షులు కే.తిమ్మప్ప,సింగిల్ విండ్ అధ్యక్షులు పూల వెంకటేష్,బూత్ కన్వీనర్ దాదావలి,కొత్తపల్లి రంగ,నాయకులు కె.భాస్కర్,అల్లాభకష్,నరసింహ మూర్తి,మాల హనుమంతప్ప,కొత్తపల్లి అంజి,ఫీల్డ్ అసిస్టెంట్ రంగేపల్లి రామాంజినేయులు,కొత్తపల్లి హనుమంతు,భీమప్ప తదితరులు పాల్గొన్నారు

# దేశభక్తి స్ఫూర్తిని చాటిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ



నంద్యాల, మహి న్యూస్, ఆగస్టు 14:- దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశ సార్వభౌమత్వ స్ఫూర్తిని చాటుతూ శుక్రవారం నంద్యాల పట్టణంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీకి విశేష స్పందన లభించింది. జాతీయ జెండాలను చేతబూని, దేశభక్తి నినాదాలు చేస్తూ భారీ సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొనడంతో నంద్యాల పట్టణ వీధులు జాతీయ స్ఫూర్తితో మార్మోగాయి. రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ర్యాలీని టెక్కె మార్కెట్ యార్డ్ నుంచి ప్రారంభించారు. అక్కడి నుంచి పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా గాంధీ చౌక్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం గాంధీ చౌక్ నుంచి తిరిగి మార్కెట్ యార్డ్‌కు చేరుకుంది. 'జై హింద్', 'భారత్ మాతాకీ జై' నినాదాలతో ర్యాలీ సాగుతుండగా పట్టణంలో దేశభక్తి వాతావరణం నెలకొంది.

### దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్

ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడం ద్వారా దేశభక్తి స్ఫూర్తిని ప్రతి కుటుంబానికి చేరువ చేయడమే 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. జాతీయ పతాకం దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించినప్పుడే భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించేందుకు సమష్టి కృషి అవసరమని అన్నారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి భారతీయుడికి అత్యంత గర్వకారణమైన రోజని, స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత మంచి నడవడిక, పట్టుదల, విద్యతో ఉన్నత లక్ష్యాలను సాధించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. మహాత్మా గాంధీతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు.

### జాతీయ భావాన్ని ప్రతి ఒక్కరిలో పెంపొందించాలి: కలెక్టర్ జి. రాజకుమారి

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులకు, జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు. నంద్యాలలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ ప్రజల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశం పట్ల బాధ్యతాభావాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి మనస్సులో దేశాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే సంకల్పం ఉండాలని పిలుపునిచ్చారు. వికసిత్ భారత్-2047, స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాల సాధనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని కలెక్టర్ కోరారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలంగా లభించిన స్వేచ్ఛ విలువను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. యువత విద్యతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ, పట్టుదల, జాతీయ సమైక్యతా భావంతో ముందుకు సాగాలని సూచించారు.

### మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ

ర్యాలీ ప్రారంభానికి ముందు 'నశా ముక్త్ భారత్' కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబూని విద్యార్థులు, యువత ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశ సమైక్యత, సార్వభౌమత్వం, జాతీయ ఐక్యతను ప్రతిబింబిస్తూ నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ నంద్యాలలో దేశభక్తి స్ఫూర్తిని చాటుతూ ఘనంగా, విజయవంతంగా కొనసాగింది.

# వికసిత్ భారత్ వైపు అడుగులేద్దాం






కర్నూలు, ఆగస్టు 14: (మహి న్యూస్) : దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి అందేలా కలిసికట్టుగా ముందుకు సాగాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. రాజ్ విహార్ నుంచి ఏ.క్యాంపు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం వరకు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి మంత్రి టీ.జీ. భరత్ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబూని, దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ ఐక్యత, సమగ్రతను చాటుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి టీ.జీ. భరత్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు ఎన్నో త్యాగాలు చేసి సాధించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడంతో పాటు, దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశ అభివృద్ధి ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. స్వావలంబన, స్వచ్ఛత, సాంకేతికత, పారిశ్రామిక ప్రగతి, ఉపాధి అవకాశాల కల్పన, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. యువత నూతన ఆలోచనలతో దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని, ప్రతి పౌరుడు తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో ప్రజల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత, స్వచ్ఛతపై అవగాహన కల్పించేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో, మెరుగైన మౌలిక వసతులతో అభివృద్ధి చేసేందుకు నగరపాలక సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రజలు కూడా నగర అభివృద్ధిలో భాగస్వాములై తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. దేశ అభివృద్ధితో పాటు నగర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.



అనంతరం జొహరాపురం ఇందిరమ్మ గృహాల వద్ద మంత్రి టీ.జీ. భరత్, కమిషనర్ చల్లా ఓబులేసు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. అనంతరం వీధి దీపాల మరమ్మతులకు ఉపయోగించే లిస్ట్ లిఫ్ట్ క్రేన్ వెహికల్ (లాడర్)లిను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈలు శ్రీనివాసన్, కృష్ణలత, ఏఈ విజయరామరాజు, ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్ జగదీష్, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

వరంగల్ జిల్లా, ఆగస్టు 14, .: వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో రాణి రుద్రమ దేవి ప్రాంగణంలో పోలీస్ అధికా రుల సంఘం కార్యవర్గానికి నిర్వహిం చిన ఎన్నికల్లో పోలీస్ అధికారు లు పోలీస్ అధికారుల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు. వరంగల్ పోలీస్ కమిష నర్ ఎన్.శ్వేత,ఐపిఎస్ అదేశా లతో ఎన్నికల నోడల్ అధికారి అదన పు డిసిపి ప్రభాకర్ రావు, ఎన్నిక ల నిర్వహణ కమిటీ సభ్యులు అదనపు డిసిపి శ్రీనివాస్, ఏసిపిలు సదయ్య, నాగయ్యల పర్యవేక్షణలో ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నిక సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్నికలు జరుగుతు న్న ప్రాంతానికి చేరుకోని ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలిం చడంతో పాటు, ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందు తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ నోడల్, ఎన్నికల నిర్వహణ అధికారులకు పలు సూచనలు చేసారు.ఈ రోజు నిర్వహించిన ఎన్నికల్లో 110 వివిధ హోదాలు కలిగిన పోలీస్ అధికారులు తమ ఓటు విని యోగించుకు న్నారు. ఈ ఎన్ని కల్లో కానిస్టేబుల్ కొండా కరుణా కర్(ధర్మసాగర్ పోలీస్ స్టేషన్), ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ టి.బాబుపై 17 ఓట్ల అధిక్యంతో వరంగల్ కమిషన రేట్ పోలీస్ అధికారుల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా బి.సతీష్ ( ఆర్.ఐ), బి.శరత్ కుమర్ (ఆర్.ఎస్.ఐ), ప్రధాన కార్యదర్శి గా ఇ.వీరభద్ర రావు (దామెర ఎస్.ఐ),సంయుక్త కార్యదర్శి టి.నరేష్ (కాజీపేట కానిస్టేబుల్) కార్యనిర్వహణ కార్యదర్శి ఎస్.ప్రవీణ్ కుమార్ (ఎ.ఆర్ కానిస్టేబుల్), కోశాధికారి బి.నరేష్ (పాలకుర్తి కానిస్టేబుల్), కార్యనిర్వాహక సభ్యులుగా యం.తులసి (మహిళా కానిస్టేబుల్ కాజీపేట), సి.హెచ్ మహెందర్ యాదవ్ (ఎ.ఆర్ కానిస్టేబుల్), ఏ.రమేష్ (ఎ.ఆర్ కానిస్టేబుల్),ఎన్. ప్రవీణ్ (సుబేదారి కానిస్టేబుల్), యం.డి తాజుద్దీన్ (హన్మకొండ ట్రాఫిక్ కానిస్టేబుల్), పి.సర్వేశ్ (పాలకుర్తి కానిస్టేబుల్) ఎన్నికైనారు.,ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఐపిఎస్ వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం సభ్యులకు అభినందనలు తెలియజేసారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాల యము. హై కోర్టు ఆదేశాలతో పార్కును కాపాడిన హైడ్రా చందానగర్ అర్జున్‌రెడ్డికాలనీ నివాసితుల




హర్షం,రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం చందానగర్‌లోని అర్జున్ రెడ్డి కాలనీలో పార్కును హైడ్రా గురువారం కాపాడింది. చందానగర్ సర్వే నంబరు 123లో 3.24 ఎకరాల పరిధిలో 41 ప్లాట్లతో 1995లో హుడా అనుమతి పొందిన లే ఔట్ వేయగా.. ఇందులో 400ల గజాల స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. ఈ పార్కును కబ్జా చేసే ప్రయత్నాలను ఎప్పటికప్పుడు అక్కడి నివాసితులు అడ్డుకున్నారు. పార్కు స్థలం తమదిగా చెబుతూ ఆక్రమించేందుకు ప్రయత్నించిన వారిపై అర్జున్‌రెడ్డి కాలనీవాసులు గతంలో హై కోర్టును కూడా ఆశ్రయించారు. పార్కు స్థలంతో పాటు.. అంతర్గత రహదారులను కాపాడాలని జీహెచ్ ఎంసీకి సూచిస్తూ 2022లో హైకోర్టు తీర్పునిచ్చింది. అయితే చుట్టూ ప్రహరీ నిర్మించడంలో జాప్యం జరగగా.. ఆక్రమణదారులు పలుమార్లు జేసీబీలతో చదును చేయడం.. స్థానికులు అడ్డుకోవడం జరుగుతూ వచ్చింది. ఈ విషయాలన్నిటినీ పొందుపరుస్తూ హైడ్రా ప్రజావాణిలో అర్జున్‌రెడ్డి కాలనీవాసులు ఫిర్యాదు చేయగా.. గురువారం పార్కుస్థలం చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. పా

RNI : APTEL/25/A0108
మహి న్యూస్
www.mahinewsindia.com
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక



# ఫెన్సింగ్‌లో మెరిసిన అక్షర శ్రీకి

### - ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అభినందనలు



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పరిగి పట్టణంలోని బాలాజీ నగర్ కాలనీకి చెందిన విశ్వనాథ్ గౌడ్ కుమార్తె అక్షర శ్రీ ఫెన్సింగ్ క్రీడలో ప్రతిభ కనబరిచి వారణాసిలోని స్పోర్ట్స్ పాఠశాలలో సీటు సాధించడం పట్ల పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ ఐ ఆర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు వారి నివాసానికి వెళ్లి అక్షర శ్రీతో పాటు ఆమె తల్లిదండ్రులను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఇప్పటికే మూడు సార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటుకున్న అక్షర శ్రీ భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి పరిగి ప్రాంతానికి,తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అక్షర శ్రీ క్రీడా ప్రస్థానంలో ఎలాంటి సహాయ సహకారాలు అవసరమైనా తన వంతు పూర్తి సహాయాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



## అక్షర శ్రీ పి సన్మానించి అభినందించిన:- బిఆర్ఎస్ నాయకులు





వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): కులకచ్చర్ల మండలం చెల్లాపూర్ గ్రామానికి చెందిన( నివాసం పరిగి పట్టణం బాలాజీ నగర్) విశ్వనాథ్ గౌడ్ విద్య దంపతుల కుమార్తె అక్షర శ్రీ ఫెన్సింగ్ క్రీడకు సంబంధించి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ట్రైనింగ్ సెంటర్ కు ఎంపిక కావడంతో చిన్నారిని సన్మానించిన పరిగి పట్టణ పట్టణ బి ఆర్ ఎస్ నాయకులు ఇటీవల వరుసగా రాష్ట్రస్థాయి పోటీలలో జాతీయస్థాయి పోటీలలో విజయాలు సాధించడంతో ప్రతిష్టాత్మకమైన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ట్రైనింగ్ సెంటర్ కు ఎంపిక కావడం జరిగింది అక్షర శ్రీ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి అంతర్జాతీయ స్థాయిలో ఆడాలని పరిగి నుంచి మరింత మంది క్రీడాకారులు ఉన్నత స్థానాలకు వెళ్లాలని బి ఆర్ ఎస్ నాయకులు ఆకాంక్షించారు.

# విద్యార్థులు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### 80 అడుగుల జాతీయ పతాకంతో

### 600 మంది విద్యార్థుల ఘన హర్ ఘర్ తిరంగా ర్యాలీ



కర్నూలు, ఆగస్టు 14: మహి న్యూస్: విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణతో ముందుకు సాగుతూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలు ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాలలో 80 అడుగుల భారీ జాతీయ పతాకంతో 600 మంది విద్యార్థులు పాల్గొన్న హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, సెట్కూర్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డాక్టర్ వేణుగోపాల్, ఆంధ్రప్రదేశ్ విద్యా మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ నాగముని పాల్గొన్నారు. భారీ జాతీయ పతాకంతో విద్యార్థులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొని దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు దేశభక్తి, క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకుని దేశ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. సెట్కూర్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ యువత దేశానికి భవిష్యత్ నాయకత్వాన్ని అందించాల్సిన బాధ్యత కలిగి ఉందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని మంచి ఉద్యోగాలు సాధించడంతో పాటు దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. జాతీయ పతాకం దేశ ఐక్యత, గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యా మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ నాగముని మాట్లాడుతూ వృత్తి విద్య ద్వారా విద్యార్థులు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని స్వయం సమృద్ధి సాధించాలని అన్నారు. దేశ ప్రగతిలో నైపుణ్యం కలిగిన యువత కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి దేశం పట్ల బాధ్యత, కర్తవ్య భావనతో ముందుకు సాగాలని సూచించారు.



### బి. క్యాంప్ నుంచి బిర్లా గేట్ వరకు ర్యాలీ



హర్ ఘర్ తిరంగా ర్యాలీ బి. క్యాంప్ నుంచి ప్రారంభమై సి. క్యాంప్ వైపు సాగింది. గాయత్రి ఎస్టేట్ మీదుగా బిర్లా గేట్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం బిర్లా గేట్ నుంచి తిరిగి బి. క్యాంప్ సర్కిల్ మీదుగా కర్నూలు ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాల ప్రాంగణానికి చేరుకుంది. మార్గమంతా విద్యార్థులు జాతీయ జెండాలను చేతబట్టి దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మరియు సంస్థ అధికారి డాక్టర్ ఎస్. నాగస్వామి నాయిక్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, విజయశేఖర్, కృష్ణమోహన్, సోమేశ్, శారదీ పటేల్, ఉల్గోజీ రావు, శ్రీధర్ మూర్తి, బాల శంకర్, సుజాత, గిరిజా రాణి, సాయి శ్రావణి, జసింత, లావణ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం 600 మంది విద్యార్థులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భారీ జాతీయ పతాకంతో నిర్వహించిన ఈ ర్యాలీ స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని చాటుతూ విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ ఐక్యత భావనను మరింత పెంపొందించింది.

# డిసిప్లినరీ కేసులు, ప్రెసిడెన్షియల్ ఆర్డర్, నూతన జాబ్ క్యాలెండర్‌పై సమీక్షించిన సాధారణ పరిపాలన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్ఎస్ రావత్

### సమీక్షకు హాజరైన జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా



నంద్యాల, మహి న్యూస్, ఆగస్టు 14: జిల్లాలోని డిసిప్లినరీ కేసులు, ప్రెసిడెన్షియల్ ఆర్డర్ అమలు, నూతన జాబ్ క్యాలెండర్‌కు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల కార్యదర్శులతో తో కలిసి సాధారణ పరిపాలన శాఖ చీఫ్ సెక్రటరీ ఎస్.ఎస్. రావత్ సమీక్షించగా జిల్లా నుంచి హాజరైన జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా, డి ఆర్ ఓ రాము నాయక్, కలెక్టరేట్ ఎ ఓ సుభాకర్రావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న డిసిప్లినరీ కేసుల వివరాలు, వాటి ప్రస్తుత స్థితి, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసులను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ప్రెసిడెన్షియల్ ఆర్డర్ అమలులో భాగంగా స్థానిక అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాల్లో కల్పించాల్సిన ప్రాధాన్యత, జోనల్ విధానం తదితర అంశాలపై సమీక్షించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. నూతన జాబ్ క్యాలెండర్ కు సంబంధించి జిల్లాల వారీగా ఖాళీ పోస్టుల వివరాలు, శాఖల వారీగా భర్తీ చేయాల్సిన పోస్టులు, నియామక ప్రక్రియకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. ఖాళీల వివరాలను సమగ్రంగా సిద్ధం చేసి, నియామక ప్రక్రియను నిర్ణీత కాల పరిమితిలో పూర్తి చేయాలని తెలిపారు.

# గోదావరి పుష్కరాల నాటికి కాకినాడ జిల్లా 'వేస్ట్-టు-ఎనర్జీ' ప్లాంట్ అందుబాటులోకి....



పెద్దాపురం, మహి న్యూస్, ఆగస్టు 14: రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటీ మరియు పంచాయతీ పరిధిలోని ఇళ్లు, వ్యాపార సంస్థలు, పాఠశాలల నుంచి సేకరించే వ్యర్థాలను ఎప్పటికప్పుడు సురక్షితంగా తరలించి ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడటమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దాపురం మండలం ఆనూరు గ్రామం లో నిర్మాణ దశలో ఉన్న అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ను మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.హరేశీధర ప్రసాద్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం,జగ్గంపేట, కాకినాడ సిటీ శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ, వనమాడి కొండబాబు, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించి పనుల ప్రగతిని సంబంధిత నిర్మాణ సంస్థ ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ సేకరించే పది వేల టన్నుల చెత్తను పునర్వినియోగించి విద్యుత్ ఉత్పత్తి చేసే దిశగా 9 బృహత్తర వేస్ట్-టు-ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణాన్ని వేగవంతం చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ప్రత్యేక విజన్‌కు అనుగుణంగా 2014-19 కాలంలోనే టోక్యో, సింగపూర్, మలేషియా, రష్యాల్లో అధ్యయనం చేసి శాశ్వత పరిష్కారమైన 'వేస్ట్-టు-ఎనర్జీ' సాంకేతికతకు శ్రీకారం చుట్టామనన్నారు. రాష్ట్రంలో రోజువారీ వచ్చే వ్యర్థాలను (7 వేల టన్నులు మున్సిపాలిటీలు, వేల టన్నులు పంచాయతీలు) విద్యుత్ ఉత్పత్తి గా మార్చేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే అందు బాటులోఉన్నవిశాఖపట్నం, గుంటూరు ప్లాంట్లతో పాటు కడప, కర్నూలు, తిరుపతి, నెల్లూరు, విజయనగరం, కాకినాడ జిల్లా (పెద్దాపురం) ప్రాంతాల్లో ఆరు నూతన ప్లాంట్లను, అలాగే భీమవరం-నరసాపురం ప్రాంతంలో మరొక ప్లాంట్‌తో కలిపి మొత్తం 9 ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను వేగంగా నిర్మిస్తున్నామని వివరించారు. భూగర్భ జలాలు కలుషితం కాకుండా నివారించేందుకు గతంలో నిలిచిపోయిన 153 లక్షల టన్నుల లెగసీ వేస్ట్‌ను యుద్ధప్రాతిపదికన తొలగిస్తున్నామని,రాబోయే రెండు సంవత్సరాల్లో ఈ ప్రధాన ప్లాంట్లు పూర్తయ్యేంతవరకు నూతనంగా సేకరించే చెత్త పేరుకుపోకుండా 107 తాత్కాలిక ప్రాసెసింగ్ ప్లాంట్ల ద్వారా చెత్తను వర్గీకరించి రీసైక్లింగ్, సేంద్రీయ ఎరువుల తయారీ చేపడుతున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా కాకినాడ ప్రాంత ప్లాంట్‌ను రాబోయే గోదావరి పుష్కరాల లోపే ప్రారంభించి,రాబోయే రెండేళ్ల లో రాష్ట్రంలో చెత్త సమస్యకు,కాలువల నీటి కాలుష్యానికి వంద శాతం శాశ్వత పరిష్కారం చూపి స్వర్ణాంధ్రప్రదేశ్‌ను ఆదర్శం గా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

### కాకినాడ పట్టణ శాసనసభ్యులు మాట్లాడుతూ...

స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా రాష్ట్రంలో చెత్త రహిత,పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్, స్వచ్ఛాంధ్రప్రదేశ్ లక్ష్యంతో రాష్ట్రంలో ఎక్కడా చెత్త కనిపించకూడదనే దూరదృష్టితో 2014లోనే విదేశాల తరహాలో వేస్ట్-టు-ఎనర్జీ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారని, గుంటూరు, విశాఖపట్నం మరియు కాకినాడ వంటి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు.ఆ తర్వాత కొంతకాలం ఈ ప్రాజెక్టులు నెమ్మదించినప్పటికీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా రోజుకు సేకరించే 1,200 టన్నుల వ్యర్థాలను ఒకే చోటకు చేర్చి విద్యుత్ ఉత్పత్తి చేసే పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టును అత్యంత వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. గుంటూరు, విశాఖపట్నంలో జిందాల్ కంపెనీ ఆధ్వర్యం లో ఇటువంటి ప్లాంట్లు విజయవంతంగా నడుస్తున్న తరహాలోనే, మన జిల్లాలో కూడా మంత్రి నారాయణ గారి పర్యవేక్షణ లో ఈ ప్లాంట్ నిర్మాణం వేగంగా జరుగుతోందని, రాబోయే గోదావరి పుష్కరాల నాటికి దీనిని ప్రారంభించేందుకు పనులు పూర్తి చేస్తున్నారని వివరించారు.గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రతి కుటుంబానికి డబ్బాలు ఇచ్చి తడి చెత్త, పొడి చెత్త వేరుచేసేలా ప్రజల్లో చైతన్యం తెచ్చి, సేకరించిన చెత్త పర్వతాల్లా పేరుకుపోకుండా ఉండేందుకు ఈ వేస్ట్-టు-ఎనర్జీ ప్లాంట్ శాశ్వత పరిష్కారం చూపుతుందన్నారు. ప్రతి క్షణం పర్యవేక్షిస్తూ ఈ ప్రాజెక్టును వేగవంతం చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, కూటమి ప్రభుత్వానికి ప్రజలందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### ఇంచార్జి మంత్రి పొంగూరు నారాయణ

కాకినాడ, మహి న్యూస్, ఆగస్టు 14: ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పురపాలక, అర్బన్ డెవలప్మెంట్ మరియు కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వివేకానంద సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగూరు నారాయణ అధ్యక్షతన జిల్లా సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కీలక సమావేశంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ శాఖల ఉన్నతా ధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మంత్రి నారాయణ స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులతో కలిసి జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల కల్పనపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గత సమావేశంలో మినిట్స్ పై తీసుకున్న చర్యలపై ఎమ్మెల్యేలతో చర్చించారు. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ప్రసంగిస్తూ... ముద్రా రుణాలు తదితర రుణాల కల్పనపై బ్యాంకర్లతో రుణ మేళా ఏర్పాటు చేయాలని కమిటీ సూచించారు. జగ్గంపేట శాసన సభ్యులు మరియు తితిదే పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రసంగిస్తూ.... పోలవరం ఎడమ కాలువ వెంబడి ఖాళీగా ఉన్న వరద కరకట్ట స్థలాలను ఇళ్ల స్థలాలకు కేటాయిం చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనివల్ల ప్రభుత్వానికి భూసేకరణకు సంబంధించిన నిధులు ఆదా అవుతాయని సూచించారు. జగ్గంపేట సిహెచ్ లో జాతీయ రహదారి ప్రమాదాల నేపథ్యం లో ఎముకల వైద్య నిపుణులను నియమించాలని కోరారు. వివిధ చోట్ల ఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాలనులబ్ధిదారులకు అందించాలనిసూచించారు. గతంలో ప్రభుత్వం మంజూరు చేసి నిలిచిపోయిన గృహాలను దశలవారీగా నిధులు కేటాయించి పూర్తి చేసి లబ్ధిదారుల విశ్వాసాన్ని చూడగొనాలని కోరారు.. అదేవిధంగా ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేం దుకు పూర్వపు సాంప్రదా య చెరువులు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను గోదావరి నీటితో నింపాలని పీఎం సూర్య ఘర్ ద్వారా సబ్సిడీలు ఉ ధారంగా పెంచి ప్రోత్సహించాలని మంత్రివర్య లను కోరారు. ప్రతి సిహెచ్ సి పరిధిలో వెండిలేటర్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా వైద్య సేవలు అందించేందుకు అవసరమైన టెక్నీషియన్లు నియామకం చేపట్టాలని కోరారు..

### కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ...

ఎఓషీ ఇండ్ల కొరకు గతంలో డిపాజిట్ చేసిన లబ్ధిదారుల కు డబ్బులు తిరిగి చెల్లించి నందుకు మంత్రిగారికి ధన్యవాదాలు తెలిపారు. రెండు అన్న క్యాంటీన్లు మంజూరు చేయాలని, మురుగు కాలువల పూడిక తీత పనులు చేపట్టడంతో పాటు టిడ్కో గృహాల నిర్మాణాలను పూర్తిచేయాలని మంత్రివర్యులను కోరారు. కాకినాడలో (చొల్లంగి) లబ్ధిదారులకు మంజూరు చేసిన స్థలాలలో ఇండ్ల నిర్మాణానికి అవసరమైన నీటి సరఫరా, రోడ్లు ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తే లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకొనినివాసముండేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు

### కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ...

కాకినాడ రూరల్ మండలం లో అసంపూర్తి గా ఉన్న త్రాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ఎద్దడి సమస్యలు తలెత్త కుండా చూడాలని కాలం చెల్లిన పైపులైన్లను తొలగించి పునరుద్ధరిం చాలని అలాగే దోమల బెడద కూడా ఎక్కువగా కలదన్నారు రూరల్ మండలం చెత్తాచెదారాలను ప్రాసెసింగ్ చేసేందుకు తలపెట్టిన ప్రాజెక్టును త్వరగా నెలకొల్పాలని మంత్రి వర్యులకు కోరారు. పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మ కాయల చినరాజప్ప మాట్లాడుతూ ... ప్రజలకు అందించే వైద్య సేవలను మెరుగు పరచాలని ఇటీవల కామెర్లు వ్యాధి వ్యాప్తి చెంది ప్రజలు భయాందోళనలకు గురికాబడ్డారని వ్యాధులు నియంత్రణపై వెంటిలేటర్లు ఆధునిక లాభం వంటి ఏర్పాట్లు తో సహా ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికరించాలన్నారు. జిల్లాలో ఏపీఐఐసీ కింద పరిశ్రమల పరిశ్రమల స్థాపన కొరకు కేటాయించిన భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని కోరారు గతంలో ఇల్లు కట్టగా మిగిలిన ప్లాట్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్న కోరారు. మంజూరైన హార్బర్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. టిడ్కో గృహాలను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని కోరారు. పిఠాపురం నియోజకవర్గం లో విద్యుత్ లైన్లు మార్పు, సమస్యలను పరిష్కరించాలని మంత్రి వర్యులను శాసనసభ్యులు కోరారు... అదేవిధంగా పంటల భీమా గడువును పెంచాలని ఎమ్మెల్యేలు ముక్త కంఠంతో కోరారు. ఈ అంశాలపై మంత్రి నారాయణ స్పందించి ప్రసంగిస్తూ.. ముఖ్య మంత్రివర్యులుతో సంప్రదించి పంటల భీమా గడువును పెంచేందుకు ప్రయత్నిస్తామన్నారు. దశలవారీగా నిధులు సమ కూర్చుంటూ సమస్యలను పరిష్క రించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వ్యవసాయ, జలవనరుల శాఖ పూర్తి సమన్వయాన్ని వహించి పంటలను కాపాడాలన్నారు. ఈ సందర్భంగా ఉద్యాన, జలవ నరులు, గ్రామీణ నీటి సరఫరా-పారిశు ధ్యం, వైద్య ఆరోగ్యం మరియు మత్స్య శాఖల పురోగతి పై ప్రత్యేక సమీక్ష జరిపారు. జిల్లాలో జరుగు తున్న అభివృద్ధి మరియు మౌలిక వసతుల రహదారులు, తాగునీరు మొదలైన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని, నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడరాదని స్పష్టం చేశారు. పింఛన్లు వివిధ సంక్షేమ పథకాలు, గృహ నిర్మాణం,ఆరోగ్య భద్రత తదితర పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా నిరంతరం క్షేత్రస్థాయి పరిశీలన చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు, పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే వినతులు, సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి,సమయపాలనతో నాణ్యమైన పరిష్కారం చూపాలని తేల్చిచెప్పా రు. జిల్లా సమగ్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అధికార యంత్రాంగం నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటు లో ఉంటూ బాధ్యతా యుతంగా పనిచేయాలని ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి పి.నారా యణ అధికారులకు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఎం. ఎస్. హరేంధిర మాట్లాడుతూ.. ఎల్ ని నో ప్రభావాన్ని ఎదుర్కొనే దిశగా ఏలేరు ఆయకట్టుకు విడతల వారీగా సాగునీరు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. శాసనసభ్యులు సూచించిన త్రాగు,సాగు నీటి ఎద్దడి సమస్యలను నివారించేందుకు పక్కా ప్రణాళికతో కార్యాచరణ చేపట్టామన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా పెండింగ్ పనులను పూర్తి చేసి పుష్కలంగా త్రాగునీరు సరఫరా చేస్తామన్నా రు. పెండింగ్ లో ఉన్న ఇండ్ల స్థలాలు అర్హులైన వారికి ఇచ్చేందుకు కమిటీని నియమించి క్షేత్రస్థాయిలో విచారణ చేయనున్నట్లు తెలిపారు. వి బి జి రామ్ జి ద్వారా పిఠాపురంనియోజక వర్గంలో పుంత రోడ్లు ఏర్పాటు కు చర్యలు చేపడతామన్నారు. కరెంటు డ్రైనేజీ సమస్యలు త్రాగునీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏపీఐఐసీ కింద పరిశ్రమల స్థాపన కొరకు కేటాయించిన భూముల్లో పరిశ్రమలు స్థాపించని మూడు సంవత్సరాలు పైబడిన వారికి నోటీసులు ఇవ్వాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు మరియు ఇతర ప్రభుత్వ పథకాలకు సంబంధించి అవగాహన కల్పించేందుకు కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు.

### జి జి హెచ్ లో కార్డియాలజిస్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

డి ఆర్ సి లో ప్రస్తావించిన అంశాలపై సంబంధిత శాఖల వారీగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ యనమల దివ్య, ఎమ్మెల్సీ పేరాభక్తుల రాజశేఖరశీ, మాజీ ఎమ్మెల్యే పి. దొరబాబు డి సి సి బి చైర్మన్ తుమ్మల రామ స్వామి, ఆర్డీవోలు జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారజిల్లా ప్రధాన కేంద్రం పోలీస్ గ్రౌండ్ లో నిర్వహించే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పాల్గొని

చిత్తూరు, మహి న్యూస్, ఆగస్టు 14: జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తారు, అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం సమయంలో శ్రీ సత్య సాయి జిల్లాలో పలు కార్యక్రమాలలో పాల్గొని, శుక్రవారం రాత్రి చిత్తూరు =ఉదీ అతిథి గృహమునందు చేరుకొని రాత్రి చిత్తూరులో బస చేస్తారు. శనివారం ఉదయం గంటలకు 8.30 గంటలకు కలెక్టరేట్ సమీపంలో ఉన్న బాలల ఉద్యానవన పార్కును 52 లక్షల రూపాయలతో నిర్మించిన పార్కును ప్రారంభిస్తారు. అనంతరం80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలపురస్కరించుకుని ఆగస్టు 15న పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుండి నుండి చిత్తూరు నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి తిరుపతి విమానాశ్రయం కి చేరుకుంటారు. అక్కడి నుంచి హైదరాబాదుకు బయలుదేరుతారని ప్రకటనలో తెలిపారు.

# ఏడాదిలోగా ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పూర్తి



నందిగాం, మహి న్యూస్, ఆగస్టు 14: ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పనులను ఏడాదిలోగా పూర్తి చేసి ఈ ప్రాంత భూములకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. నందిగాం మండలం జడ్యాడ, కొత్త అగ్రహారం గ్రామాల్లో శుక్రవారం మంత్రి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. జడ్యాడ బీటీ రోడ్డు జంక్షన్ నుంచి బస్టాండ్ వరకు ఉపాధి హామీ పథకం నిధులతో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, రూ.33 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, ఎన్‌హెచ్--16 నుంచి జడ్యాడ వరకు రూ.1.60 కోట్ల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్డు, ఆంజనేయస్వామి ఆలయం నుంచి హిల్‌డౌన్ లోకలిటీ వరకు రూ.25 లక్షలతో నిర్మించిన సీసీ రహదారులను మంత్రి ప్రారంభించారు. మొత్తం సుమారు రూ.2.60 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఐదు శతాబ్దాలుగా పరిష్కారం కాని భూ సమస్యకు పరిష్కారం చూపామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా 75 మంది రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే టెక్కలి నియోజకవర్గంలో కలిసిన ఏకైక మండలం నందిగాం మండలమని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ వంశధార నుంచి ఈ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. 2014 సంవత్సరంలో ఆఫ్‌షోర్ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఆర్‌ఆర్ ప్యాకేజీ, రైతులు, గ్రామస్థులకు నష్టపరిహారం అందించడంతో పాటు ప్రాజెక్టు నిర్మాణానికి రూ.440 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. ప్రాజెక్టు పనులను సరవేగంతో చేసి ఏడాదిలోగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే కారణంగా అనేక భూ సమస్యలు ఉత్పన్నమయ్యాయని మంత్రి అన్నారు. ప్రజల నుంచి అధిక సంఖ్యలో భూ సమస్యలు వస్తున్నందున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రవ్యాప్తంగా భూ సమస్యలను పరిష్కరించాలనే సంకల్పంతో రీ సర్వే ప్రక్రియను పూర్తి చేసి సమస్యలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఉద్దానం ప్రాంతంలో ఏర్పాటు చేసిన మంచినీటి పథకం తరహాలో అవసరమైన ప్రాంతాల్లో మంచినీటి పథకాలను నిర్మించి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని మంత్రి చెప్పారు. ఇటీవల నేతన్న సేవలో పథకం కింద అర్హులైన చేనేత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించామని, ప్రతి నెలా ఒకటో తేదీన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. రైతులు, చేనేత కార్మికులు, పేదలు, గ్రామీణ ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అంతకుముందు కొత్త అగ్రహారం గ్రామం నుండి జడ్యాడ గ్రామం వరకు హర్ ఘర్ తిరంగా స్ఫూర్తి ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఎం. కృష్ణమూర్తి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి ఎం. సుధాకర్‌రావు, తహసీల్దార్ సోమేశ్వరరావు, ఎంపీడీఓ కుమార్ పట్నాయక్, డీఎల్‌డీఓ అలివేలు మంగ, సంబంధిత అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన ఘటన పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన - బంగారుపాళ్యం సిఐ కత్తి శ్రీనివాసులు.



చిత్తూరు జిల్లా బంగారుపాలెం ఆగస్టు 14.: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం లో రోడ్డు ప్రమాదంలో మరణించిన ఘటన పైన సీఐ కత్తి శ్రీనివాసులు కేసు నమోదు చేశారు. ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు కథనం మేరకు మొగలి వారి గ్రామానికి చెందిన చంగల్రాయ నాయుడు (65) ఆగస్టు 13వ తేదీ రాత్రి 7 గంటలకు వినాయకపురం బస్టాప్ వద్ద బైక్ లో వస్తూ ఉండగా పలమనేరు మండలం మొసలిమడుగు గ్రామానికి చెందిన రమేష్ ఎదురుగా బైక్ లో వచ్చి ఢీకొట్టడంతో చంగల్రాయనాయుడుకు కిందపడి తీవ్ర గాయాలయింది. స్థానికుల సమాచారం మేరకు అరగొండ అపోలో ఆసుపత్రికి తరలించిగా అదే రోజు రాత్రి 8.30 కి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య ఈశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కత్తి శ్రీనివాసులు వెల్లడించారు.

## చిత్తూరు జిల్లాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

ముమ్మిడివరం వద్ద రోడ్డు ప్రమాదం.. పీజీ వైద్య విద్యార్థి మృతి

ముమ్మిడివరం, మహి న్యూస్, ఆగస్టు 14: ముమ్మిడివరం మండలం అనాతవరం గ్రామ సెంటర్‌లో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో పీజీ వైద్య విద్యార్థి అల్లం జయసూర్య (30) మృతి చెందారు. గుంటూరుకు చెందిన జయసూర్య అమలాపురం కిమ్స్ వైద్య కళాశాలలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. తెల్లవారుజామున సుమారు 4 గంటలకు అమలాపురం నుంచి కాకినాడ వైపు కారులో వెళుతుండగా అనాతవరం వద్ద కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన జయసూర్యను కిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఘటనపై ముమ్మిడివరం ఎస్సై శివకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జయసూర్య మృతితో కిమ్స్ వైద్య కళాశాలలో విషాదం నెలకొంది.

## ముమ్మిడివరం వద్ద రోడ్డు ప్రమాదం..

# పీజీ వైద్య విద్యార్థి మృతి



ముమ్మిడివరం, మహి న్యూస్, ఆగస్టు 14: ముమ్మిడివరం మండలం అనాతవరం గ్రామ సెంటర్‌లో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో పీజీ వైద్య విద్యార్థి అల్లం జయసూర్య (30) మృతి చెందారు. గుంటూరుకు చెందిన జయసూర్య అమలాపురం కిమ్స్ వైద్య కళాశాలలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. తెల్లవారుజామున సుమారు 4 గంటలకు అమలాపురం నుంచి కాకినాడ వైపు కారులో వెళ్తుండగా అనాతవరం వద్ద కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన జయసూర్యను కిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఘటనపై ముమ్మిడివరం ఎస్సై శివకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జయసూర్య మృతితో కిమ్స్ వైద్య కళాశాలలో విషాదం నెలకొంది.

## పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరుబాట..

# ఏఎఫ్‌డీటీ ప్రభుత్వీకరణకు డిమాండ్



మలికిపురం, మహి న్యూస్, ఆగస్టు 14: ఏఎఫ్‌డీటీ విద్యాసంస్థలను ప్రభుత్వ పరం చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురంలో శుక్రవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. మలికిపురంలోని కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ విశ్వేశ్వరాయపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు సాగింది. అనంతరం ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో 12ను అమలు చేసి తమ సమస్యలను పరిష్కరించాలని అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. ఎన్నో సంవత్సరాలుగా పేద, మధ్యతరగతి విద్యార్థులకు తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్న ఏఎఫ్‌డీటీ విద్యాసంస్థలను ప్రభుత్వ పరం చేస్తే మరింత మంది పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుందని వారు తెలిపారు. జీవో 12ను అమలు చేయడంలో జాప్యం జరుగుతోందని, దీనిపై విద్యాశాఖ మంత్రి తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు కోరారు. కొంతమంది కావాలనే జీవో అమలు కాకుండా కోర్టుల్లో కేసులు వేస్తూ కాలయాపన చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను స్థానిక ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ దృష్టికి తీసుకెళ్లామని, ఆయన సానుకూలంగా స్పందించారని విద్యార్థులు తెలిపారు. పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఏఎఫ్‌డీటీ విద్యాసంస్థల ప్రభుత్వీకరణకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## జార్జిపేట పంచాయతీ లో ఇంటి ఇంటికి తెలుగుదేశం



తాళ్ళరేవు, మహి న్యూస్, ఆగస్టు 14: కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం, జార్జిపేట పంచాయతీ లో గ్రామ కమిటీ అధ్యక్షుడు కూనపరెడ్డి కామేశ్వరరావు ఆధ్వర్యంలో బూత్ నెంబర్ 263 లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా "రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" గురించి ఇంటి ఇంటికి వెళ్లి వివరించి కరపత్రం అందజేస్తున్నారు, ఈ సందర్భంగా తాళ్ళరేవు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ (బాబి) మాటలాడుతూ ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యులు ఆదేశాల మేరకు తాళ్ళరేవు మండలం లో 17 పంచాయతీల పరిధిలోని బూత్ లలో ఈ కార్యక్రమం జరుగుతుంది అని కూటమి నాయకులు అందరూ పాల్గొంటున్నారని, ప్రతీ ఇంట్లో కూటమి ప్రభుత్వం పై మంచి నమ్మకం ఏర్పడిందని, పథకాలు అన్నీ అందుచున్నాయని అన్నారు, ఈ కార్యక్రమం లో కో క్లస్టర్ కడలి శ్రీనివాసరావు, బూత్ ఇంచార్జులు కడలి బలరాం, గుత్తుల సూర్యనారాయణ, యూనిట్ ఇంచార్జి కడలి శ్రీను, కనకాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చించినాడ బ్రిడ్జికి మళ్లీ రాకపోకల బాట!

## ఆగస్టు 31లోగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం

రాజోలు, మహి న్యూస్, ఆగస్టు 14: చాలాకాలంగా మరమ్మతు పనులతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న చించినాడ బ్రిడ్జి పనులకు ఎట్టకేలకు గడువు ఖరారైంది. బ్రిడ్జి మరమ్మతు పనులను ఆగస్టు 31లోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. దీంతో బ్రిడ్జి ఎప్పుడు అందుబాటులోకి వస్తుందోనని



ఎదురుచూస్తున్న ప్రయాణికుల్లో ఆశలు చిగురించాయి. చించినాడ బ్రిడ్జి మరమ్మతు పనులు సంవత్సరాలు గడుస్తున్నా పూర్తికాకపోవడం పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. బ్రిడ్జి పనుల కారణంగా రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడటంతో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, నిత్యం ప్రయాణించే ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అత్యవసర పనులపై వెళ్లే వారు సైతం ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది.



### పనులపై ప్రజల్లో అనుమానాలు

బ్రిడ్జి మరమ్మతు పనులు ఎప్పుడు పూర్తవుతాయనే విషయంలో కొంతకాలంగా ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పనుల్లో జాప్యం కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, పనులు పూర్తయ్యే తేదీపై స్పష్టత లేకపోవడంతో ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి, ఆగస్టు 31లోగా చించినాడ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

### జాతీయ రహదారి 216ఈ పనులపై గడువులు

జాతీయ రహదారి 216ఈ పరిధిలోని అభివృద్ధి పనులను కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాశర్లపూడి--దిండి మధ్య 132 కేవీ టవర్ లైన్ పనులను అక్టోబర్‌లోగా, అమలాపురం--రావులపాలెం రోడ్డు పనులను ఆగస్టు 28లోగా పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో మరింత జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, నిర్ణయించిన గడువులకు అనుగుణంగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

### ప్రయాణికుల్లో కొత్త ఆశలు

చించినాడ బ్రిడ్జి పనులకు స్పష్టమైన గడువు ప్రకటించడంతో ప్రయాణికుల్లో కొత్త ఆశలు నెలకొన్నాయి. ఆగస్టు 31 నాటికి బ్రిడ్జి అందుబాటులోకి వస్తే ఏళ్లుగా ఎదుర్కొంటున్న రాకపోకల ఇబ్బందులకు తెరపడుతుందని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వేగం పెంచి పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి, ఇచ్చిన గడువు ప్రకారం బ్రిడ్జిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

# ఓటరు జాబితా సవరణపై చర్యలు వేగవంతం

## 57 వేల నోటీసులు జారీ.. 25 శాతం భౌతిక పంపిణీ పూర్తి

## పెండింగ్ విచారణలకు 40 మంది అదనపు ఏఈఆర్‌ఓలతో ప్రత్యేక షెడ్యూల్

## గడువు ముగిసిన కేసులను డిజిటల్ కాల్స్‌తో వేగవంతం చేస్తాం: కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్



అమలాపురం, మహి న్యూస్, ఆగస్టు 14: ఓటరు జాబితా సవరణ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా సవరణకు సంబంధించి ఇప్పటికే సుమారు 57 వేల నోటీసులు జారీ చేయగా, వాటిలో 25 శాతం నోటీసుల భౌతిక పంపిణీ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు జారీ చేసిన నోటీసులు, వాటి పంపిణీ, విచారణల పురోగతి, పెండింగ్‌లో ఉన్న కేసులు తదితర అంశాలను పరిశీలించారు. ప్రతి దరఖాస్తు, అభ్యంతరాన్ని నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత ఉన్న ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

### 40 మంది అదనపు ఏఈఆర్‌ఓలతో ప్రత్యేక కార్యాచరణ

పెండింగ్‌లో ఉన్న విచారణలను త్వరితగతిన పూర్తి చేసేందుకు 40 మంది అదనపు ఏఈఆర్‌ఓలను (అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు) వినియోగిస్తూ ప్రత్యేక షెడ్యూల్‌ను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పెండింగ్ కేసుల సంఖ్య, ప్రాంతాల వారీగా ఉన్న పనిభారం ఆధారంగా అధికారులకు బాధ్యతలు కేటాయించి, నిర్ణీత గడువులో విచారణలు పూర్తయ్యేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. విచారణకు సంబంధించిన నోటీసులు అందుకున్న వ్యక్తులు నిర్ణీత సమయంలో స్పందించేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, అవసరమైన చోట అధికారుల ద్వారా సమాచారాన్ని చేరవేయాలని సూచించారు. ఒకసారి నోటీసు జారీ చేసిన తర్వాత దాని తదుపరి ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

### గడువు ముగిసిన విచారణలపై ప్రత్యేక దృష్టి

ఇప్పటికే గడువు ముగిసినప్పటికీ విచారణ పూర్తికాని కేసులను ప్రత్యేకంగా గుర్తించి, వాటిపై వేగంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత వ్యక్తులను సంప్రదించేందుకు డిజిటల్ కాల్స్ ద్వారా సమాచారం అందించి, పెండింగ్ విచారణలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హత లేని పేర్లను తొలగించడం ఎంత ముఖ్యమో, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో లేకుండా పోకుండా చూడటం కూడా అంతే ముఖ్యమని అధికారులకు సూచించారు.

### క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలి

బూత్ స్థాయి అధికారులు, ఏఈఆర్‌ఓలు, సంబంధిత ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేసి పెండింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నోటీసుల భౌతిక పంపిణీ పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి దశలో పురోగతిని నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, దరఖాస్తులను నిబంధనల మేరకు పరిశీలించి, అర్హతను నిర్ధారించిన అనంతరం తగిన నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఓటరు జాబితా కీలకమైనందున ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఓటరు జాబితా సవరణకు సంబంధించిన మొత్తం ప్రక్రియను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ తెలిపారు.

## అగ్నిమాపక శాఖకు అధునాతన వాహనాలు

## రూ.40 కోట్లతో 58 ఫైర్ ఫైటింగ్ వాహనాలు ప్రారంభించిన ముఖ్యమంత్రి



అమరావతి, మహి న్యూస్, ఆగస్టు 14: అగ్నిప్రమాదాలు, విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు అగ్నిమాపకశాఖను మరింత ఆధునికంగా తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేసిన సుమారు రూ.40 కోట్ల విలువైన 58 అగ్నిమాపక వాహనాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. సీడ్ యాక్సెస్ రోడ్డులో ఫైర్ సేఫ్టీ వాహనాలకు సీఎం జెండా ఊపారు. అగ్నిమాపక శాఖ అధికారులు ఆ వాహనాల ప్రత్యేకతలను సీఎంకు వివరించారు. అలాగే గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితులకు ఉపయోగపడేలా... ప్రమాద ప్రాంతాలకు వేగంగా చేరుకుని తక్షణమే అగ్నిమాపక సేవలు అందించేలా రూ.18.68 కోట్ల విలువైన 25 అధునాతన అగ్నిమాపక వాహనాలు అందుబాటులోకి వచ్చాయని అధికారులు తెలిపారు. పెద్ద అగ్నిప్రమాదాల సమయంలో నిరంతర నీటి సరఫరాకు ఉపయోగపడేలా రూ.14.79 కోట్ల విలువైన 20 వాటర్ బౌజర్లను సిద్దంగా ఉంచుకున్నామని సీఎంకు అధికారులు చెప్పారు. ఒక్కో వాటర్ బౌజర్ 14 వేల లీటర్ల నీటిని తరలించే సామర్థ్యం కలిగి ఉంటాయని... పట్టణ, పారిశ్రామిక ప్రాంతాల్లో మంటలను అదుపు చేయడంలో ఇవి కీలకంగా వ్యవహరిస్తాయని తెలిపారు. ఇరుకైన, రద్దీగా ఉండే ప్రాంతాల్లోనూ వేగంగా చేరుకునేలా రూ.6.37 కోట్ల విలువైన 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ ఫైర్ ఫైటింగ్ వాహనాలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించినట్టు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మొత్తం రూ.252.86 కోట్ల వ్యయంతో దశలవారీగా ఆధునిక వాహనాలు, పరికరాలను సమకూరుస్తున్నాం. తొలిదశలో రూ.33 కోట్ల వ్యయంతో 65 అగ్నిమాపక వాహనాలను ఇప్పటికే అందుబాటులోకి తెచ్చాం. రెండో దశలో రూ.40 కోట్లతో 58 వాహనాలను ఇప్పుడే ప్రారంభించుకున్నాం. ఇక త్వరలో మూడో దశలోనూ మరిన్ని అగ్నిమాపక వాహనాలు, ఫైర్ ఫైటింగ్ పరికరాలను అందుబాటులోకి తీసుకురానున్నాం. వీటితో పాటు ఫైర్ స్టేషన్లల్లో మౌలిక వసతులపైనా ప్రత్యేక దృష్టి సారించాం. రాష్ట్రంలో 17 కొత్త ఫైర్ స్టేషన్ భవనాల నిర్మాణం జరుగుతుండగా, ఒక్కో భవనానికి రూ.2.25 కోట్ల చొప్పున ఖర్చు పెడుతున్నాం. వీటిలో ఆరు భవనాల నిర్మాణం పూర్తయింది. మరో 36 ఫైర్ స్టేషన్లను ఆధునీకరిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా అగ్నిమాపక సేవల మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి అనిత, అగ్నిమాపక శాఖ డీజీ వెంకటరమణ సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.







## ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ శత వార్షికోత్సవ వేడుకలు



కాజులూరు మండలం, మహి న్యూస్, ఆగస్టు 14: కాజులూరు మండలంలోని పల్లిపాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయ శత వార్షికోత్సవ వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. పిఠాపురం వాస్తవ్యులు బ్రహ్మశ్రీ ఇంద్రగంటి నారాయణ సోమయాజులు ఆధ్వర్యంలో మూడు రోజులపాటు శత జయంతి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మహోత్సవాల్లో భాగంగా తొలిరోజు ఆలయ అర్చకులు పెద్దింటి రంగాచార్యుల బ్రహ్మత్వంలో స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యాసనం, దీక్షాధారణ, అగ్ని ప్రతిష్ఠాపనం, రథోత్సవం తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చింతపల్లి రామచెల్లారెడ్డి దంపతులతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. స్వామివారిని దర్శించుకున్న భక్తులు అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. మూడు రోజులపాటు జరిగే శత వార్షికోత్సవ మహోత్సవాల్లో భక్తులందరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ చైర్మన్ చింతపల్లి రామచెల్లారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువత, గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED 9147/1, SRI LAKSHMI NARASIMHA YOGIMAILAVARAM ARCH ROAD, YOGIMAILAVARAM,TIRUPATHI,AP - 517503.A.P .VSAR PUBLICATIONSDOOR NO. 403, PANTA STREET, TIRUPATHI - 517501.RNI NO : APTEL/26/A5325. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా స్థాయి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు

### అధికారులు సమన్వయంతో పనిచేయాలి: కమిషనర్ చల్లా ఓబులేసు



కర్నూలు, ఆగస్టు 14: (మహి న్యూస్): కర్నూలు జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ జిల్లా స్థాయి వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం పోలీసు పరేడ్ మైదానాన్ని సందర్శించిన కమిషనర్ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. మైదానంలో పారిశుద్ధ్య పనులను సమర్థవంతంగా చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, అధికారులు, అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, మొబైల్ మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులను సమృద్ధిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విజయవంతంగా జరిగేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. అంతకుముందు వై.జంక్షన్, వాసవి నగర్, రామచంద్ర నగర్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. అలాగే కొండారెడ్డి బురుజు సమీపంలోని అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ ఐక్యతకు త్రివర్ణ పతాకమే ప్రతీక

### మువ్వన్నెల జెండా.. ఎగరాలి ఇంటింటా



కర్నూలు, ఆగస్టు 14: మహి న్యూస్: మువ్వన్నెల జెండా మన దేశ సార్వభౌమత్వానికి, సమైక్యతకు, దేశభక్తికి ప్రతీక అని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. భాషలు, ప్రాంతాలు, సంస్కృతులు వేరైనా భారతీయులందరినీ ఒక్కటిగా నిలిపే శక్తి త్రివర్ణ పతాకంలో ఉందని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం కమిషనర్ తన నివాసంపై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ జాతీయ జెండా గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని కమిషనర్ కోరారు. త్రివర్ణ పతాకం దేశ గౌరవం, ఐక్యత, సార్వభౌమత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

### ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మూడో పర్యటన..

### ప్రజల నుంచి వినతుల స్వీకరణ



కర్నూలు, ఆగస్టు 14: మహి న్యూస్: ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం చేపట్టిన "ఒక్క నెల--ఒక నియోజకవర్గం--నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మూడో పర్యటనను నిర్వహించారు. ఎమ్మిగనూరు పట్టణ కేంద్రంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, స్థానిక ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వ్యక్తిగత సమస్యలతో పాటు గ్రామాలు, పట్టణ ప్రాంతాలకు సంబంధించిన మౌలిక వసతులు, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, విద్యుత్, ప్రభుత్వ పథకాలు తదితర అంశాలపై ప్రజలు వినతులను సమర్పించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా జిల్లా కలెక్టర్‌కు వివరించడంతో





సంబంధిత అధికారులు వాటిని నమోదు చేసుకుని, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై వివరాలను సేకరించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని పరిశీలించి అర్హత, నిబంధనల మేరకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. "ఒక్క నెల--ఒక నియోజకవర్గం--నాలుగు పర్యటనలు" కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలను సందర్శించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని కూడా పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ సేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 17న తాగునీటి సరఫరాకు అంతరాయం

### 42.70 ఎంఎల్‌డీ నీటి శుద్ధి కేంద్రంలో నిర్వహణ పనులు

### ప్రజలు ముందుగానే నీటిని నిల్వ చేసుకోవాలి: కమిషనర్ చల్లా ఓబులేసు

కర్నూలు, ఆగస్టు 14: శిమహి న్యూస్: కర్నూలు నగరంలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 17వ తేదీ సోమవారం తాగునీటి సరఫరాకు అంతరాయం కలగనుందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నగరంలోని అశోక్ నగర్ వద్దనున్న 42.70 ఎంఎల్‌డీ నీటి శుద్ధి కేంద్రంలో నీటి సరఫరా నిర్వహణ పనులు చేపట్టనున్న కారణంగా ఆయా ప్రాంతాలకు తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కమిషనర్ వెల్లడించారు. ప్రజలు ముందుగానే తగినంత నీటిని నిల్వ చేసుకుని ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. తాగునీటి వినియోగంలో ప్రజలు సంయమనం పాటించి నగరపాలక సంస్థకు సహకరించాలని కమిషనర్ కోరారు. నిర్వహణ పనులు పూర్తయ్యే వరకు ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తాగునీటి సరఫరాకు అంతరాయం కలిగే ప్రాంతాల్లో వెంకటరమణ కాలనీ, బాలాజీ నగర్, మమత నగర్, ఏ.క్యాంపు, జోహరాపురం, గణేష్ నగర్, నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీ, జంపాల అపార్ట్‌మెంట్ లైన్, పార్వతీ అపార్ట్‌మెంట్ లైన్, టీచర్స్ కాలనీ, మధర్ ల్యాండ్ లైన్, సాయి వైభవ్ కాలనీ, లక్ష్మి టౌన్‌షిప్, సోమిశెట్టి నగర్, హోసన్నా మండి లైన్, రామ్ నగర్, చంద్రశేఖర్ నగర్, ఆంజనేయస్వామి టెంపుల్ లైన్, వెంకటాద్రి నగర్, జయరాం నగర్, శేషాద్రి నగర్, ధనలక్ష్మి నగర్, బృందావన్ నగర్, సనత్ నగర్, పోస్టల్ కాలనీ, వాసవి నగర్, బి.టి.ఆర్. నగర్, టెలికాం నగర్, సిండికేట్ బ్యాంక్ కాలనీ, విజయపురి కాలనీ, ఎన్‌జీఓ కాలనీ, మౌలాలి మోగా సిటీ, అరవింద నగర్, కళావతి నగర్, శారద నగర్, చిన్న సుంకన్న కాలనీ, రామకృష్ణ నగర్, ఉద్యోగ నగర్, రామచంద్ర నగర్, వివేక్ నగర్, గీతా నగర్, గోపీ నగర్, ఎల్. వెంకయ్య నగర్, గురుద్వారా నగర్, సంపత్ నగర్, డిమార్ట్ బ్యాక్ సైడ్ లైన్, గోవర్ధన్ నగర్, గంగావతి నగర్, పోలీస్ కాలనీ, ముజఫర్ నగర్, ఎంవంతమ్మ నగర్, మాదిరాజు నగర్, భరత్ నగర్, ఉమా శంకర్ నగర్, ఉమా మహేశ్వరి నగర్, శశిర్ నగర్, సవారి టౌన్, మంగళగిరి, గట్టయ్య నగర్, పద్మావతి నగర్, వెంకటేష్ నగర్ తదితర ప్రాంతాలు ఉన్నాయి .కావున ఆయా ప్రాంతాల ప్రజలు ముందస్తుగా అవసరమైన నీటిని నిల్వ చేసుకుని, నీటి సరఫరా నిర్వహణ పనులకు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేద్దాం

### దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటేలా

### ప్రజలంతా భాగస్వాములు కావాలి:

### ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

### హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో

### ఉచితంగా జాతీయ జెండాల పంపిణీ




కర్నూలు, ఆగస్టు 14: (మహి న్యూస్): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి పెద్దపాడు రస్తాలోని సన్ రైస్ హోమ్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి, హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రజలకు జాతీయ త్రివర్ణ పతాకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటేలా ప్రతి కుటుంబం తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశం పట్ల గౌరవం, బాధ్యతను ప్రతి ఒక్కరూ చాటాలని సూచించారు. ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రజలకు జాతీయ జెండాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని సూచించారు. జాతీయ జెండా మన దేశ గౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని కమిషనర్ పేర్కొన్నారు. త్రివర్ణ పతాకం ప్రతి ఇంటిపై రెపరెపలాడేలా ప్రజలు తమ వంతు బాధ్యతగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్నారు. అదేవిధంగా స్వచ్ఛమైన, పచ్చని కర్నూలు నగర నిర్మాణంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని కమిషనర్ తెలిపారు. నగరంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు 70 వేల మొక్కలు నాటే లక్ష్యంతో కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించి భవిష్యత్ తరాలకు పచ్చని నగరాన్ని అందిద్దామని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని కేవలం ఒక వేడుకగా కాకుండా దేశం పట్ల మన బాధ్యతను గుర్తుచేసే రోజుగా ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ కృష్ణలత, ఏఈ రాజేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆలీం బాష తదితరులు పాల్గొన్నారు.






## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### జిల్లాలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్..

### 40-45 లక్షల మొక్కలు నాటే లక్ష్యం

### అటవీ, పచ్చదనం విస్తీర్ణాన్ని 1 శాతం పెంచేందుకు కార్యాచరణ



కర్నూలు, ఆగస్టు 14: మహి న్యూస్: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య



దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లాలో నిర్వహించిన మెగా ప్లాంటేషన్ డే కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో 'అనే నేనూ' క్యాంపెయిన్, 'హర్ ఘర్ తిరంగా', త్రివర్ణ విద్యుద్దీపాల అలంకరణ, సైకిల్ ర్యాలీ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 'అనే నేనూ' క్యాంపెయిన్ ద్వారా సమాజం, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఏమి చేయగలరనే అంశంపై ముఖ్యంగా యువతలో చైతన్యం తీసుకొస్తున్నట్లు చెప్పారు. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసేలా ప్రజలను ప్రోత్సహిస్తున్నామని, ప్రభుత్వ భవనాలను త్రివర్ణ విద్యుద్దీపాలతో అలంకరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 14న నిర్వహిస్తున్న మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌కు జిల్లాలో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో పచ్చదనాన్ని పెంచేందుకు ఈ ఏడాది 40 నుంచి 45 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో కార్యాచరణ చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. తద్వారా అటవీ, పచ్చదనం విస్తీర్ణాన్ని కనీసం 1 శాతం పెంచే లక్ష్యంతో వివిధ శాఖల సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించడంతో పాటు వాటి పెరుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో యువత దేశం, సమాజం కోసం తాము ఏమి చేయగలమనే దానిపై ఆలోచించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ శ్రేయస్సు, దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా దేశాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఆదోని ఆర్డీవో అరుణ దేవి, అటవీ శాఖ అధికారి తేజస్వి, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### గోనెగండ్ల మండలంలో 22-ఏ(1) నిషేధిత జాబితాకు సంబంధించి 43 సమస్యలకు పరిష్కారం

### దీర్ఘకాలిక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర రెడ్డి

కర్నూలు, ఆగస్టు 14: మహి న్యూస్: ప్రజల భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, అర్హులైన రైతులు, భూ యజమానులకు వారి భూములపై హక్కులను సులభతరం చేయాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. భూ సమస్యల పరిష్కారం ద్వారా రైతులు, భూ యజమానులకు ఇబ్బందులు తొలగడంతో పాటు వారి భూములకు సంబంధించిన హక్కులు, దస్తావేజుల విషయంలో స్పష్టత ఏర్పడుతుందని పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక



కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, స్థానిక ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి పెద్ద



సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని గోనెగండ్ల మండలంలో 22-ఏ(1) నిషేధిత జాబితాకు సంబంధించి మొత్తం 43 భూ సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. హెచ్. కైరవాడిలో 13, తిప్పనూరులో 5, పెద్దమర్రివీడులో 3, నేరేడుప్పలలో 5, ఐరన్ బండలో 6, అలవాలలో 4 సమస్యలను పరిష్కరించినట్లు వివరించారు. అలాగే ఎమ్మిగనూరు మండలానికి సంబంధించి ఇనాం పట్టాల విషయంలో టీఎస్ కూలూరులో 4, కడవిళ్లలో 1 సమస్యను పరిష్కరించి సంబంధిత రైతులకు భూ హక్కు పత్రాలను అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. చాలాకాలంగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న భూ సమస్యలను సంబంధిత రెవెన్యూ దస్తావేజులు, ఆధారాలు, నిబంధనలను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. అర్హత కలిగిన భూ యజమానులకు నిబంధనల మేరకు అవసరమైన పత్రాలను అందజేస్తున్నామని పేర్కొన్నారు. భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలు సమర్పించే దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి సత్వరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 22-ఏ(1) నిషేధిత జాబితా, ఇనాం భూములు, చుక్కల భూములు తదితర భూ సమస్యల పరిష్కారంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. అర్హులైన ప్రజలకు భూ సంబంధిత సేవలు వేగంగా అందేలా చర్యలు కొనసాగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ సమస్యలు పరిష్కారం కావడంతో పలువురు రైతులు, భూ యజమానులు సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

#### దీర్ఘకాలిక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నిషేధిత జాబితా (22-ఏ), చుక్కల భూములు తదితర భూ సమస్యలకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సత్వర పరిష్కారం లభిస్తోందన్నారు. హెచ్. కైరవాడి, పుట్టపాశం, ఎమ్మిగనూరు ప్రాంతాలకు చెందిన రైతులు కొన్ని సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న భూ సమస్యల్లో భాగంగా గోనెగండ్ల మండలంలో 43 మంది రైతుల సమస్యలను పరిష్కరించి, వారి భూమి హక్కులను పునరుద్ధరించి సంబంధిత పత్రాలను అందజేయడం అభినందనీయమన్నారు. సుదీర్ఘకాలంగా పరిష్కారం



కాని సమస్యలకు పరిష్కారం లభించడం రైతులకు ఎంతో ఊరటనిచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరిస్తున్నామని చెప్పారు. రైతుల భూమి హక్కులను వారికి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి, జిల్లా యంత్రాంగానికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT # 87/985-V-P-C-29,VIJAYAPURICOLONY, BESIDE KENDRIYA VIDYALAYA SCHOOL, NEAR NADHYAL CHECKPOST, KURNOOL-518001,KURNOOL DIST, A.P PRINTED AT VSAR PRINTERS, KURNOOL-518001.RNI NO : APTEL/26/A3560. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

మహి న్యూస్
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక
వై ఎస్ ఆర్ కడప జిల్లా
శనివారం - 15 - ఆగస్ట్ - 2026

# పులివెందులలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన మంత్రులు



కడప జిల్లా/పులివెందుల మహి న్యూస్ ఆగస్టు 14: పులివెందుల నియోజకవర్గంలోని నల్లపురెడ్డిపల్లె ప్రభుత్వ జడ్పీ పాఠశాలను మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎస్. సవిత శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను బోధిస్తున్న తీరు, ఇప్పటివరకు పూర్తయిన సిలబస్ తదితర అంశాలపై మంత్రులు ఆరా తీశారు. పాఠశాలలోని మౌలిక వసతులపై కూడా వివరాలు తెలుసుకున్నారు. ప్లేగ్రౌండ్ అభివృద్ధి, బోర్‌వెల్‌కు మోటార్, పైప్‌లైన్ కనెక్షన్లు ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థుల కోసం హాస్టల్‌లో ఓపెన్ డార్మిటరీ ఏర్పాటు చేయాలని పాఠశాల సిబ్బంది మంత్రులకు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్థానిక జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. అనంతరం పాఠశాల కిచెన్ రూమ్‌ను సందర్శించిన మంత్రులు, విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, సన్నబియ్యంతో పాటు నిర్దేశిత మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమైన మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎస్. సవిత వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. విద్యారంగంలో మంత్రి నారా లోకేష్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని మంత్రులు పేర్కొన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ప్రవేశాలకు డిమాండ్ పెరిగి, 'నో వేకెన్సీ' బోర్డులు ఏర్పాటు చేసే పరిస్థితి రావడం మంత్రి నారా లోకేష్ కృషికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# పులివెందులలో స్వర్ణ గ్రామ కార్యాలయంలో మంత్రుల ఆకస్మిక తనిఖీ



కడప జిల్లా/పులివెందుల/మహి న్యూస్ ఆగస్టు 14: పులివెందుల నియోజకవర్గంలో స్వర్ణ గ్రామ కార్యాలయాలను మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎస్. సవిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. శ్రీరామ దేవాలయం--14, నగరిగుట్ట--13 స్వర్ణ గ్రామ కార్యాలయాలను సందర్శించిన మంత్రులు అక్కడ ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను స్వయంగా అడిగి గ్రామ కార్యాలయాల ద్వారా అందుతున్న సేవలు, ఎదురవుతున్న సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. స్థానికంగా డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని ప్రజలు మంత్రుల దృష్టికి తీసుకురాగా, మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రులు ఆదేశించారు. అదేవిధంగా తమకు 'తల్లికి వందనం' పథకం నిధులు జమ కాలేదని కొంతమంది లబ్ధిదారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మంత్రులు సంబంధిత మండల విద్యాశాఖ అధికారికి ఫోన్ చేసి, అర్హత ఉన్న లబ్ధిదారులకు నిధులు ఎందుకు జమ కాలేదని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మంత్రులు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా సక్రమంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# మొక్క నాటడం అంటే.. భవిష్యత్తును కాపాడటమే..!

### 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా

### పచ్చదనం పెంపొందింపునకు జిల్లా కలెక్టర్ పిలుపు



కడప, మహి న్యూస్ ఆగస్టు 14: మనం ఒక మొక్క నాటితే.. భావితరాలకు ఒక మంచి భవిష్యత్తును అందించినట్లేనని.. పచ్చదనం పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, జిల్లా అటవీ అధికారి రాజశేఖర్ బాబు, డిఆర్వో మల్లికార్జునుడు తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన జీవనం, భావితరాలకు సురక్షితమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఆదేశాల మేరకు ఒకరోజు ముందే జిల్లాలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి కార్యాలయం, ప్రతి ఇంటి ఆవరణలో వీలైనన్ని మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యతను కూడా స్వీకరించాలని కలెక్టర్ సూచించారు. కేవలం మొక్కలు నాటడంతో కార్యక్రమం పూర్తికాదని, వాటి పెరుగుదలకు అవసరమైన సంరక్షణ అందించినప్పుడే ఆశించిన ఫలితం సాధ్యమవుతుందన్నారు. పచ్చదనం పెరిగితే వాతావరణ సమతుల్యత మెరుగుపడటంతో పాటు కాలుష్యం తగ్గుతుందని, ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణను ప్రభుత్వం చేపట్టే కార్యక్రమంగా మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని ఆయన కోరారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఛాంబర్లో.. జిల్లాలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న నర్సరీల వివరాలను పొందుపరచిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జేసీ డా. నిధిమీనా, డిఎఫ్ఓ రాజశేఖర్ బాబు, డిఆర్వో మల్లికార్జునుడు, సంబందిత ఫారెస్టు రేంజ్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో నాగేశ్వరరావు, ఫారెస్ట్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# గాలివీడులో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ




గాలివీడు:ఆగష్టు14(మహి న్యూస్): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా అభియాన్'లో భాగంగా గాలివీడులో బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా దేశభక్తి ర్యాలీని ఘనంగా నిర్వహించారు.పట్టణంలో గేటు నుంచి బస్టాండ్ వరకు సాగిన ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు జాతీయ జెండాలను చేతబూని ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో ర్యాలీ ఆద్యంతం సందడిగా సాగింది.ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు సి. హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఆగస్టు 15న ప్రతి ఇంటిపైనా జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. దేశ సమైక్యత, సార్వభౌమత్వం, జాతీయ భావాలను ప్రజల్లో మరింతగా పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా అభియాన్ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనువాసులు, బీజేపీ సీనియర్ నాయకులు రేవనూరు రాజకుమార్, మండల ప్రధాన కార్యదర్శులు అంగడి శ్రీనివాసులు, ఉల్లితుల ప్రసాద్, దేరంగుల సురేంద్ర, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పందికుంట గ్రామంలో ఘనంగా డోర్ టు డోర్ కార్యక్రమం




గాలివీడు: ఆగస్టు14 (మహి న్యూస్): మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు, గాలివీడు మండలం పందికుంట గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా మరియు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామాల్లోని ప్రతి ఇంటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, వారికి భరోసా కల్పించారు. గాలివీడు మండల ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి వెంకట శివారెడ్డి ఐ.టి.డి.పి (xఞూ) మండల శాఖ కానాల లోకేష్ రెడ్డి, గుడుపల్లి కరుణాకర్, మంచూరి శంకర్, కుడుముల శివారెడ్డి, బూత్ నెం. 203 ఇంచార్జ్ సంపత్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ రెడ్డి, ముదిరెడ్డి శివారెడ్డి తదితరులు కలియ తిరిగారు. పందికుంట గ్రామ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, బూత్ ఇంచార్జిలు, పార్టీ కన్వీనర్లు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రాంతాలు / పల్లెలు:

డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా పందికుంట గ్రామం,చుట్టుప్రక్కల గల తండాలు మరియు పల్లెల్లో నాయకులు విస్తృతంగా పర్యటించారు

# జమ్మలమడుగులో ఘనంగా తిరంగా యాత్ర

### దేశభక్తి నినాదాలతో హోరెత్తిన జమ్మలమడుగు పట్టణం




కడప జిల్లా/జమ్మలమడుగు మహి న్యూస్ ఆగస్టు14: జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ నారాపురం వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి మెయిన్ బజార్ మీదుగా పాత బస్టాండ్ వరకు తిరంగా యాత్ర ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో జమ్మలమడుగు నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబూని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో జమ్మలమడుగు పట్టణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో చదిపిరాళ్ల శివ నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు జంబాపురం రమణారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# స్వాతంత్ర్య వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

### పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ నిధి మీనా



కడప, మహి న్యూస్ ఆగస్టు 14: 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కడప పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో చేపడుతున్న ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ నిధి మీనా శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేస్తున్న వేదిక, అతిథుల కోసం కుర్చీలు, బారికేడింగ్, వాహనాల పార్కింగ్, తాగునీటి సదుపాయం, విద్యుత్, పారిశుద్ధ్యం, అలంకరణ, స్టాల్స్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరేడ్ గ్రౌండ్ పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు, వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్‌కు సంబంధించి ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను నిర్ణీత సమయానికి పూర్తి చేసి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ నిధి మీనా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ మురళి, మున్సిపల్ కమిషనర్ భవానీ ప్రసాద్, జిల్లా విద్యాశాఖాధికారి షంషీద్దీన్, డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి, వ్యవసాయ శాఖ జేడీ సుబ్రహ్మణ్య శర్మ, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ చింతామణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి యుగంధర్, సంబంధిత జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.






# కూటమి ప్రభుత్వంలో... రాయచోటి విద్యా చరిత్రలో సువర్ణ అధ్యాయం ప్రారంభం!..



రాయచోటి, మహి న్యూస్, ఆగస్టు 14: కూటమి ప్రభుత్వంలో... రాయచోటి విద్యా చరిత్రలో సువర్ణ అధ్యాయం ప్రారంభమైనదని రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటిలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల (బాలురు)ను రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... "రాయచోటి ప్రాంతం కరువుతో ఎన్నో దశాబ్దాలుగా వెనుకబడింది. అభివృద్ధికి విద్యే శాశ్వత పరిష్కారం అనే నమ్మకంతో ఈ ప్రాంత పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో గురుకుల పాఠశాల కోసం కృషి చేశాం. రాష్ట్రంలో మంజూరైన 10 మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఒకటి రాయచోటికి రావడం మన నియోజకవర్గానికి గొప్ప గౌరవం." అని పేర్కొన్నారు. రాయచోటి నియోజకవర్గంలో విద్యారంగానికి మరో చారిత్రాత్మక మైలురాయి చేరిందన్నారు. ఈ గురుకుల పాఠశాలలో బీసీ విద్యార్థులు 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు పూర్తిగా ఉచిత విద్య, వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు మరియు ఆధునిక విద్యా సౌకర్యాలు పొందే అవకాశం కల్పించబడిందన్నారు. 'పేదరికం, కరువు పిల్లల భవిష్యత్తును నిర్ణయించకూడదు. రాయచోటి నుండి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు తయారయ్యే రోజులు రావాలి. ఆ లక్ష్యంతోనే విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నాం' అని మంత్రి స్పష్టం చేశారు. రాయచోటి నియోజకవర్గంలో విద్య, మౌలిక వసతులు, ఆలయాల అభివృద్ధి, యువతకు అవకాశాల కల్పన వంటి రంగాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, రాబోయే రోజుల్లో మరిన్ని విద్యా సంస్థలు, అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జాతీయోత్సాహంతో ముస్తాబైన మదనపల్లి

### 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం



మదనపల్లి, మహి న్యూస్, ఆగస్టు 14: అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లిలో 80వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ తెలిపారు. ఈ నెల 15వ తేదీ శనివారం ఉదయం బీటీ కళాశాల పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ సమైక్యత, దేశభక్తి స్ఫూర్తి ప్రతిబింబించేలా ఘనంగా వేడుకలు నిర్వహించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేడుకలకు రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడల శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉదయం 9.00 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. పరేడ్, పోలీసు గౌరవ వందనం, స్వాతంత్ర సమరయోధుల సన్మానం, ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ శాఖల స్టాళ్లు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. జిల్లా అధికారులు పరేడ్ గ్రౌండ్‌ను పండుగ వాతావరణంలో అలంకరించి, ప్రజలు సౌకర్యవంతంగా వేడుకలను వీక్షించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.



**వేడుకల కార్యక్రమ వివరాలు:-**

ఉదయం 8.50 గంటలకు -- జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాక, పరేడ్ ద్వారా జనరల్ సెల్యూట్
8.53 గంటలకు -- కలెక్టర్ ఉ జిల్లా మేజిస్ట్రేట్ రాక, జనరల్ సెల్యూట్
8.55 గంటలకు -- ముఖ్య అతిథి రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాక
9.00 గంటలకు -- జాతీయ పతాకావిష్కరణ
9.05 గంటలకు -- పోలీసు గౌరవ వందనం స్వీకరణ, కవాతు పరిశీలన
9.15 గంటలకు -- గౌరవ మంత్రివర్యుల సందేశం
10.05 గంటలకు -- స్వాతంత్ర సమరయోధుల సన్మానం
10.15 గంటలకు -- ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన
10.30 గంటలకు -- సాంస్కృతిక కార్యక్రమాలు
11.25 గంటలకు -- ఉద్యోగులకు ఉత్తమ సేవా సర్టిఫికెట్ల ప్రదానం
12.05 గంటలకు -- వివిధ శాఖల స్టాళ్ల సందర్శన
12.15 గంటలకు -- జాతీయ గీతంతో కార్యక్రమం ముగింపు

ఈ మహోత్సవంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, విద్యార్థులు, పాత్రికేయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ పిలుపునిచ్చారు.

# ప్రణాళికాబద్ధమైన సాధనతో విజయం తథ్యం

### కేంద్ర, రాష్ట్ర సివిల్ సర్వీసులపై విద్యార్థులకు అవగాహనా సదస్సులు




కర్నూలు, ఆగస్టు 14: మహి న్యూస్: క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా ప్రతిరోజూ సాధన చేస్తే సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో తప్పక విజయం సాధించవచ్చని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డి. చక్రపాణి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర సివిల్ సర్వీసు ఉద్యోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు జిల్లా యువజన సంక్షేమ శాఖ--సెట్కూరు ఆధ్వర్యంలో విద్యార్థి నేస్తం విద్యా సంస్థ సహకారంతో కర్నూలులో అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఉదయం కె.వి.ఆర్. మహిళా డిగ్రీ కళాశాలలో, మధ్యాహ్నం జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డి. చక్రపాణి మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్‌లో చేరాలనే లక్ష్యాన్ని ముందుగానే నిర్దేశించుకుని, అందుకు అనుగుణంగా చదువుకు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా చదువుతూ, సాధన చేస్తే విజయం సాధించడం సాధ్యమేనని తెలిపారు. ప్రస్తుతం అంతర్జాలం ద్వారా కూడా శిక్షణ అందుబాటులో ఉందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సివిల్ సర్వీసెస్ పరీక్షల విధానం, సన్నద్ధత, చదవాల్సిన అంశాలు, సమయపాలన తదితర అంశాలపై విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు. విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. సెట్కూరు ముఖ్య కార్యనిర్వహణ అధికారి డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ యువత తమకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమయపాలనను అలవర్చుకుని, లక్ష్య సాధన కోసం క్రమశిక్షణతో ముందుకు సాగితే విజయాలను అందుకోవచ్చని అన్నారు. సమీక్ష ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్ వ్యవస్థాపక సంచాలకులు నటరాజ్, గంటా అనిల్‌లు విద్యార్థినులకు సన్నద్ధతకు సంబంధించిన పాఠ్యసామగ్రిని అందజేశారు. కేంద్ర, రాష్ట్ర సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి, ఏ విధంగా లక్ష్యాన్ని ఎంచుకోవాలి, దానికి అనుగుణంగా చదువు ప్రణాళికను ఎలా రూపొందించుకోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. సివిల్ సర్వీసెస్ సాధించాలనుకునే విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని, సరైన లక్ష్యాన్ని ఎంచుకుని, క్రమబద్ధమైన ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో కె.వి.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. భారతి, ఉద్యోగ, వృత్తి మార్గదర్శక సమన్వయకర్త డాక్టర్ ఎస్. మహబూబ్ బాషా, జి. పుల్లారెడ్డి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రంగారెడ్డి, ఇతర అధ్యాపకులు, విద్యార్థి నేస్తం విద్యా సంస్థ వ్యవస్థాపక కన్వీనర్ ఎస్. విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు సదస్సులకు హాజరై సివిల్ సర్వీసెస్‌పై అవగాహన పొందారు.



# స్వాతంత్ర్య వేడుకలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

### పరేడ్ రిహార్సల్స్ పరిశీలించిన అదనపు ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్



కర్నూలు, ఆగస్టు 14: మహి న్యూస్: రేపు నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు అదనపు ఎస్పీ (పరిపాలన) హుస్సేన్ పీరా, ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్ తెలిపారు. ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో శుక్రవారం ఉదయం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పరేడ్ సాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ పరిపాలన హుస్సేన్ పీరా, ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్ పరేడ్ సాధనను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రముఖులు హాజరవుతున్నందున భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని పోలీసు సిబ్బందికి సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టి పోలీసు నిఘాను మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు. వేడుకలు ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా భద్రతా విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరేడ్‌లో పాల్గొనే పోలీసు సిబ్బంది, హోంగార్డులు, ఎన్‌సీసీ, స్కౌట్స్ విద్యార్థులు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు. పరేడ్ సాధనలో భాగంగా పాల్గొంటున్న బృందాల కవాతు, సమన్వయం, క్రమశిక్షణ తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. వేడుకల సందర్భంగా విధులు నిర్వహించే సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు, సివిల్ పోలీసు సిబ్బంది, ఏఆర్ పోలీసు సిబ్బంది, హోంగార్డులు, ఎన్‌సీసీ విద్యార్థులు, స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారు.





EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPADIST, A.PPRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com